ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మార్చి 13, 2026 | సంపుటి - 22 | సంచిక 166 | వెల - 7 | పేజీలు - 12 - 8


Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధనలో పోలీస్ శాఖ పాత్ర కీలకం

- పోలీస్ శాఖలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగం
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రూరల్ అగ్రి రీజియన్ పై దృష్టి
- ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2





కాశ్మీర్ మాజీ సిఎం
## ఫరూక్ అబ్దుల్లాపై హత్యాయత్నం
తృటిలో తప్పించుకున్న మాజీ ముఖ్యమంత్రి
తనది 20 ఏళ్ల పగ అన్న దుండగుడు

2



తల్లీకూతుళ్ల
## ఆత్మహత్య
కుటుంబ కలహాలతో..
పాలమూరు జిల్లాలో విషాద ఘటన

2



ఎక్సైజ్ సిఐగా ఎన్నికయ్యాక
## భర్తకు వేధింపులు
భార్య వేధింపులు తట్టుకోలేక భర్త ఆత్మహత్య

ఉద్యోగం వచ్చేవరకు భార్యకు చేదోడువాదోడు

నేరేడ్ మెట్ పరిధిలో ఘటన.. పోలీసులు దర్యాప్తు

భార్య వేధింపులు తాళలేక భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం సృష్టించింది. నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది.

# హైదరాబాద్‌లో నెట్‌ఫ్లిక్స్ స్టూడియో

- ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి
- ఫ్యూచర్‌సిటీలో ఏర్పాటుకు భూమి కేటాయిస్తామని ప్రకటన



2

**హైదరాబాద్, (నినాదం):** నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. హైటెక్‌సిటీలోని నెట్‌ఫ్లిక్స్‌కు చెందిన ఐలైన్ స్టూడియోస్ కార్యాలయాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. బాల్యం నుంచే తనకు సినిమాలు అంటే ఇష్టం ఇష్టమన్నారు.

# దేశంలో గ్యాస్ సంక్షోభం

- కొరతతో హోటళ్లు మూత • హాస్టళ్ల పరిస్థితి మరింత దారుణం

- కీలక సమావేశం నిర్వహించిన హోంశాఖ
- పరిస్థితులపై అధికారుల సమీక్ష
- ఆర్టీసీ క్రాస్‌రోడ్ బావర్చి మూసివేత
- ప్యారడైజ్ హోటల్ కూడా అదే దుస్థితి
- బ్లాక్ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవన్న అధికారులు
- గ్యాస్ కొరతపై విపక్షాల ఆందోళన
- పార్లమెంటు నుంచి బయటకు చేరిన నిరసనలు
- మకరద్వారం ముందు విపక్ష ఎంపిల నిరసన ప్రదర్శన



2 6 వివరాలు

పశ్చిమాసియా సంక్షోభ నేపథ్యంలో దేశంలో వంటగ్యాసు (ఎల్‌పీజీ) ఏజెన్సీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లను నల్లబజారులో కొనాల్సిన పరిస్థితి తలెత్తింది. నల్లబజారులో గ్యాస్ విక్రయాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు కేంద్రం ప్రకటించింది. ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది.

తెలంగాణలో కమర్షియల్ సిలిండర్ల
## కొరత
నేడు చమురు కంపెనీలతో ప్రభుత్వం చర్చలు

మంత్రి ఉత్తమ్ క ఉమార్ రెడ్డి వెల్లడి

# యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే

- ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం
- ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం
- పరస్పరదాడులతో ఉద్రిక్తతలు • రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి
- మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు
- నిరసనలు లెక్క చేయని అమెరికా అధ్యక్షుడు • వాణిజ్య సుంకాలపై కోర్టు తీర్పు బేఖాతర్
- సెక్షన్ 301 తో దాడికి దిగబోతున్న ట్రంప్



టెహ్రాన్, నినాదం: ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సెల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు.

వివరాలు 6

# రేషన్ మిల్లర్ల మెహర్బానీ.. ఇదీ కాగజ్‌నగర్ కహానీ




- వాహనాన్ని బట్టి రేటు..!
- ఇద్దరు సివిల్ సార్ల పనే వసూళ్లట ..!
- శాఖకే సరికొత్త పాఠం నేర్పిన ఘనులు
- ప్రభుత్వ బాధ్యుల స్పెషల్ ఫోకస్
- నినాదం కథనాలతో కదలిక

## ఆ 6 మిల్లుల్లో పుల్లుగా స్మగ్లింగ్

**ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, మార్చి12 (నినాదం):**

**కోట్ల విలువైన ప్యాడీ అమ్ముకునే రైస్ మిల్లర్లకు నియంత్రించే అధికారులే తోడైతే,తీసుకునే మామూళ్ల మత్తులో జరిగే తతంగాన్నంతా దాచి పెడితే, పై నున్న ఉన్నతాధికారులయినా, ప్రభుత్వమైనా ఏం చేయగలదు.జరిగే నష్టాన్ని ఎలా కట్టడి చేయగలదు.**

సీఎంఆర్ ల డిఫాల్టర్లు పుట్టుకురావటంలో గత సర్కారు ఓ భాగమైతే సంబంధిత శాఖ అధికారులే అధమపక్షంగా నిలిచారు. దీనికి ప్రత్యక్ష సాక్ష్యంగా కొమురం భీమ్ జిల్లా కాగజ్ నగర్ నిలిచింది. అక్కడి ప్రజల నోళ్లలో పై తంతు నిత్యం నానుతోంది.నినాదం సైతం అటువైపు ఓసారి తొంగిచూసింది.

### ఆ ఆరు మిల్లుల్లోనే అసలు బాగోతం...

పట్టణంలో అనేక రైస్ మిల్లులు ఉండగా అందులో ఓ ఆరు మాత్రం పక్కా రేషన్ మిల్లులుగా మారాయనేది స్థానికంగా వినిపించేమాట.ఈ ఆరుగురు మిల్లర్లు నిత్యం పీడీఎస్ అక్రమార్కులనుండి బియ్యం కొనటం ఆపై అవసరమున్న డిఫాల్టర్లకు అమ్మటం. ఏళ్లతరబడి వీళ్లు సాగిస్తున్న ఘనకార్యమిదట. రైస్ మిల్లుల మాటున సదరు స్మగ్లర్లు సాగిస్తున్న ఈ ఆర్థిక విధ్వంసానికి సొంత శాఖకు చెందిన ఓ ఇద్దరు అధికారులే క్యాటగిరీవారిగా వాహనానికో రేటు నెలనెలా మామూళ్లు తీసుకుంటారట. కంచే చేనుమేసిన చందంగా అడ్డుకోవాల్సిన అధికారులే అక్రమంలో పాలు పంచుకుంటున్నారన్నమాట. కింది స్థాయిలో యంత్రాంగం పరిస్థితే ఇలా ఉంటే పైనున్న సీఎం ఏం చేయగలడు, ప్రభుత్వం ఏం చేయగలదని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సదరు ఆ 6 మిల్లులు,ఆ అధికారుల పనితీరుపై ప్రత్యేక దృష్టిసారించి లోతుగా విచారించాలని ప్రభుత్వ హితులు డిమాండ్ చేస్తున్నారు.అదేజరిగితే విస్తుపోయే నిజాలు వెలుగుచూసే అవకాశాలున్నాయని సైతం అభిప్రాయపడుతున్నారు.

### వాహన రకానికో రేటట !

విశ్వసనీయ సమాచారం మేరకు వెహికిల్ వారిగా సివిల్ సప్లై శాఖకు చెందిన ఓ ఇద్దరు అధికారులు వసూలుచేస్తున్న మామూళ్ల వివరాలివి....

**ఒక్కో ఎక్సల్ మోపెడ్ కు రూ 1000/-**

**ఒక్కో అశోక్ లేల్యాండ్ వ్యానుకు రూ 5000/-**

**డీసీఎమ్ కు సుమారు లక్ష రూపాయల**

చొప్పున పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాదారులనుండి సదరు సార్లు దండుకుంటారని తెలిసింది.



సంపాదకీయం

# ధాన్యం ఎగుమతి, దిగుమతులను సమీక్షించాలి !

పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలతో ఎగుమతులు, దిగుమతులు ఆగిపోయాయి. ఓ రకంగా ఇది మనం సంక్షోభాన్ని సరిదిద్దుకునే సమయంగా భావించాలి. ఇప్పటికే ఇబ్బడిముబ్బడిగా ధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నా భారత్ ఈ దశలో వీటిపై పునరాలోచన చేయాలి. దేశీయంగా పప్పు ధాన్యాలు, నూనె ధాన్యాలు విపరీతరంగా పండుతున్నా, రైతులకు కనీస మద్దతు ధరలు చెల్లించడం లేదు. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేయడం లేదు. తెలంగాణలో శనగ, మక్కజొన్నలకు డిమాండ్ లేకుండా పోయింది. శనగ కొనుగోళ్లపై స్పష్టత కరవైంది. రైతులు సాగుచేసిన శనగ పంటకు మద్దతు ధర అందించడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై స్పష్టత కరువైంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శనగ పంటను నిల్వ ఉంచుకున్న రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు. పంట పెట్టుబడి కోసం చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికి ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తుందని కొంతమంది రైతులు వాపోతున్నారు. ఈ దశలో దేశీయంగా ఆయా రాష్ట్రా ల్లో పండుతున్న పంటలను కొనుగోలుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఆహార ధాన్యాలను కొనుగోలు చేసి, ప్రజలకు సరసమైన ధరల్లో అందించాలి. అదేవిధంగా దిగుమతులపై పూర్తి ఆంక్షలు విధించాలి. నూనెలు, పప్పులను దిగుమతి చేసుకోవడం తక్షణం ఆపాలి. గత కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, గ్రావి ణ ప్రాంతానికి సంబంధించి మూడు పద్దులను అంటే రూ.60 వేల కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టలేదని సమాచారం.. ఈ సంవత్సరం అందుకు భిన్నంగా జరుగుతుందని ఆశించలేం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంవత్సరం బడ్జెట్లో ధరల స్థిరీకరణ కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. కేంద్రం ఎఫ్‌సిఐ ద్వారా వివిధ రా ల నుంచి కొనాల్సిన కందులు, శనగలు, పెసలు, మొక్కజొన్నలు లాంటి 25 రకాల పంటలను కొనడానికి నిరాకరించింది. దేశంలోని 24 వేల స్థానిక మార్కెట్లు, 125 ప్రత్యేక మార్కెట్ల నిర్వహణను వదిలేయడం సరైనది కాదు. నిజానికి ధాన్యం సేకరణ, తిరిగి ప్రజలకు వాటిని ఆహార ధానా `యల రూపంలో చేరవేయడంలో పక్కా ప్రణాళిక లేకుండా పోయింది. ప్రైవేటు వ్యక్తులు కంపెనీలు, మార్కెట్లు పెట్టుకునేందుకు అనుమతించే బిల్లును గత ఫిబ్రవరిలో పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేసుకుంది. గత రెండు సంవత్సరాలుగా వరి ధాన్యం, పత్తి, మిర్చి, పొగాకు, ఉల్లిపాయలు, కోకో లాంటి పంటలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలకు కొనేవారే లేకుండా పోయారు. తక్కువ ధరలకు రైతులు అమ్ముకోవలసి వస్తున్నది. నిజానికి వ్యవసాయ విధానం సక్రమంగా ఉంటే, అనవసరపు దుబారా ఖర్చులు తగ్గించి, దేశీయంగా పంటలను ప్రోత్సహించి, ఉన్న పంటలను కొనుగోలు చేయాలి. అలాగే ప్రజలకు తక్కువ ధరలకు నిత్యాసవరాలు సరఫరా చేసే వ్యవస్థను రూపొందించాలి. దీంతో దేశంలో ఆకలి బాధతలు తగ్గడంతో పాటు, కొనుగోలు శక్తి కూడా పెరుగుతుంది. కానీ గొప్పలు చెబుతున్న బిజెపి నేతలు ఒక్కరు కూడా సమగ్ర వ్యవసాయ విధానంపై ఆలోచన చేయడం లేదు. పంటలు పండుతున్నా, సామాన్యులకు ధరలు అందడం లేదు. అలాగే ఇబ్బడి ముబ్బడిగా దిగుమతులు పెంచేస్తున్నారు. ఉన్న వ్యవసాయాన్ని నాశనం చేసే చట్టాలు చేయడం, పార్లమెంట్, అసెంబ్లీల్లో వ్యవసాయ ధరలు లేక రైతులు బాధపడుతున్నారని మొసలి కన్నీరు కార్చడం అలవాటైపోయింది. ఇకపోతే న కిలీ విత్తనాలు కూడా రైతులను నట్టేట ముంచుతున్నాయి. విత్తనాలు అమ్మిన కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు.కంపెనీ దగ్గర కొన్న విత్తనాలు సరిగ్గా మొలవకపోయినా, తగిన దిగబడి రాకపోయినా తర్వాత వ్యవసాయ సీజన్ లోపు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని 2001 విత్తన బిల్లులో ఉంది. కానీ ఈ తాజా బిల్లు ప్రకారం కంపెనీ విత్తనాలు రెండుసార్లు మొలవకపోయినా, సరైన దిగుబడులు రాకపోయినా ఆ రైతులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించనవసరం లేదు. మూడవసారి ఆ కంపెనీ విత్తనాలు విఫలమైతే ఆ కంపెనీ ప్రభుత్వానికి ఫెనాల్టీ చెల్లించాలని బిల్లులో ఉంది కానీ రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేదు.పంటల బీమా చట్టం' కార్పొరేట్ కంపెనీలకు ధీమా కల్పిస్తున్నది కానీ రైతులకు కాదు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ఆపరేషన్ గైడ్‌లైన్స్ మాత్రం వివరంగా ఉన్నాయి. ఆచరణలో ఈ పద్దు కింద ప్రతి సంవత్సరం కేటాయించే రూ.15 వేల కోట్లలో ఐదు వేల కోట్లు కూడా రైతులకు చేరడం లేదు. రూ.10 వేల కోట్లను కార్పొరేట్ బీమా కంపెనీలు మింగేస్తున్నాయి. వాతావరణం, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంటేషన్‌లో ప్రైవేట్ కంపెనీల డేటాను వాడుతున్నారు. ప్రభుత్వ వ్యవసాయ బీమా కంపెనీలు డవి లుగా మిగిలిపోతున్నాయి. ప్రైవేట్ కంపెనీదే పెత్తనం, వారే దోచేస్తున్నారు.వ్యవసాయానికి సంబంధించి పురుగు మందులలో అత్యంత దోపిడి జరుగుతున్నది. 100 రూపాయల మందుని వెయ్యి రూపాయలకు, 300 రుపాయలది 3 వేలకు అమ్ముతూ వ్యాపారస్తులు అడ్డగోలుగా దోపిడీ చేస్తున్నారు. దీనికి కారణం 'నూతన పురుగు మందుల విధానం'లో ఎం.ఆర్.పి విధానం పాటించాలని లేకపోవడమే. పురుగులను చంపడానికి ఆ ద్రావకంలో ఎంత శాతం ముందు ఉండాలో అది ఉండక పోయినా వ్యాపారస్థులను అడిగేవారు లేరు. ఇలాంటి సమస్యలన్నీ చర్చించాలి. ఇందుకు తగిన సమయం ఇదే. సమగ్ర వ్యవసాయ విధానం,ఎగుమతులు దిగుమతులపై చర్చించాలి. దేశీయ పంటలను పండించుకుని తినేలా వ్యవస్థీక్రుత పద్దతిని తీసుకుని రావాలి. అప్పుడే దేశం ఆర్థికంగా బలపడుతుంది. మన రైతులు ఆనందంగా ఉంటారు.

# దేశంలో గ్యాస్ సంక్షోభం

**కీలక సమావేశం నిర్వహించిన హోంశాఖ**
**పరిస్థితులపై అధికారుల సమీక్ష**
**గ్యాస్ కొరతతో హోటళ్లు మూత**
**హాస్టళ్ల పరిస్థితి మరింత దారుణం**
**ఆర్టీసీ క్రాస్‌రోడ్ బావర్చి మూసివేత**
**ప్యారడైజ్ హోటల్ కూడా అదే దుస్థితి**
**బ్లాక్ విక్రయాలపై కఠిన చర్యలు తప్పవన్న అధికారులు**
**గ్యాస్ కొరతపై విపక్షాల ఆందోళన**
**పార్లమెంటు నుంచి బయటకు చేరిన నిరసనలు**
**మకరద్వారం ముందు విపక్ష ఎంపిల నిరసన ప్రదర్శన**

**న్యూఢిల్లీ, నినాదం:**

పశ్చిమాసియా సంక్షోభ నేపథ్యంలో దేశంలో వంటగ్యాసు (ఎల్‌పీజీ) ఏజెన్సీల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వాణిజ్య సిలిండర్లను నల్లబజారులో కొనాల్సిన పరిస్థితి తలెత్తింది. నల్లబజారులో గ్యాస్ విక్రయాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టినట్టు కేంద్రం ప్రకటించింది. ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. వాణిజ్య సిలిండర్ల సరఫరాను సమీక్షించేందుకు చమురు మంత్రిత్వశాఖ ఓ కమిటీని ఏర్పాటుచేసింది. బుక్ చేసిన రెండున్నర రోజుల వ్యవధిలో గ్రుహ వినియోగదారులకు సిలిండర్ అందజేసే విధానాన్ని కొనసాగిస్తున్నా మని తెలిపింది. వంటగ్యాసు సమస్యపై కేంద్ర ప్రభుత్వం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన కీలక సమావేశం నిర్వహించింది. గ□హ వినియోగదారులకే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలంది. ముంబయి, దిల్లీ, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హోటళ్లు, రెస్టారెంట్లు 'తాత్కాలికంగా' మూతబడటం ప్రారంభమైంది. దేశంలో చమురు, ఎల్పీజీ నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్రం చెబుతున్నప్పటికీ.. పలు ప్రాంతాల్లో కొరత ఆందోళన కలిగిస్తోంది. హోటళ్లు ప్రత్యామ్నాయ ఇంధనంపై ద□ష్టి సారిస్తున్నాయి. ఆలయాలు, మఠాలపై సైతం వంటగ్యాసు కొరత ప్రభావం కనిపిస్తోంది. అయోధ్యలోని ప్రసిద్ధ అమావా ఆలయంలో 'రామ్ రసోయీ' అన్నదాన కేంద్రాన్ని తాత్కాలికంగా మూసివేశారు. మైక్రోవేవ్ అవెన్‌లు, ఇండక్షన్ ప్లేట్ల వాడకం ప్రారంభించాలని ఐఆర్‌సీటీసీ పశ్చిమ జోన్‌లోని కేటరింగ్ యూనిట్లను ఆదేశించింది.

## గ్యాస్ కొరతపై విపక్షాల ఆందోళన

'మోడీజి `ఎల్‌పిజి' అంటూ ప్రతిపక్షాలు గురువారం పార్లమెంటు ఎదుట ఆందోళన చేపట్టారు. కమరిషయల్ ఎల్‌పిజి సిలిండర్ల కొరతపై మోడీ ప్రభుత్వం సమాధానమివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, డిఎంకె, టిఎంసి, ఎసి సహా పలువురు ఎంపిలు మకరద్వారం ఎదుట ఆందోళన చేపట్టారు. 'నామ్ నరేందర్, కామ్ సరెండర', 'మోడీజీ, ఎల్‌పిజీ' అంటూ నినాదాలు చేశారు. ప్రియాంక వాద్రా గాంధీ సహా పలువురు మహిళా ఎంపిలు ఇటుకల పొయ్యిలను ప్రదర్శించారు. ప్రధాని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. పశ్చిమాసియా పరిస్థితులు, భారత్‌పై దాని ప్రభావంపై పూర్తి స్థాయిలో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. ఎల్‌పిజి కొరతపై ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రధాని పేర్కొన్నారని, కానీ 'పూర్తి భిన్నమైన కారణాల'తో ఆయన తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఎద్దేవా చేశారు. ఎప్‌స్టీన్ ఫైల్స్, అదానీ కేసులపై ప్రధాని ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పార్లమెంటుకు వచ్చేందుకు కూడా మోడీ భయపడుతున్నారని, బుధవారం పార్లమెంటులో ఆయన కుర్చీ ఖాళీగా ఉండటం అందరం చూశామని అన్నారు. ప్రజలకు ఆందోళన చెందవద్దని చెబుతున్నారని, కానీ ఆయన ఆందోళనకు గురవుతన్నారన్నది స్పష్టమౌతోందని అన్నారు. గ్యాస్‌పై అబద్దాలాడుతున్న మోదీ సర్కారుగ్యాస్ కొరత విషయంలో కేంద్రం తీరుపై కాంగ్రెస్ మండిపడింది. వాస్తవాన్ని ప్రజలకు చెప్పకుండా మోదీ సర్కారు అబద్ధమాడుతోందని కాంగ్రెస్ నాయకులు దుయ్యబట్టారు. ఎల్‌పీజీ కొరతపై సభలో చర్చకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులు పార్లమెంటు ముందు ప్రదర్శన నిర్వహించారు.

## గ్యాస్ కొరతతో హోటళ్లు మూత

**హైదరాబాద్, నినాదం:**

వంటగ్యాస్ కొరత హోటల్ పరిశ్రమను అతలాకుతలం చేస్తోంది. ఇక్కడ హాస్టళ్లో ఉంటూ చదువుకుంటున్న వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే దుర్భర పరిస్థితి నెలకొంది. అలాగే హోటల పరిశ్రమపై ఆధారపడ్డ నిరుద్యోగులు కూడా ఆందోళన చెందుతున్నారు. మహానగరంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోయింది. వంటగ్యాస్ సిలిండర్ల సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె. శ్రీనివాస్ తెలిపారు. సిలిండర్లను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయిల్ కంపెనీలకు ఆదేశాలు జారీ చేశామని, ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. నెలకు ఒక సిలిండర్ బుకింగ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా యుద్ధం పీజీ యజమానుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. ఓవైపు గ్యాస్ కొరతతో నగరంలోని పలు హోటళ్లను తాత్కాలికంగా మూసేస్తుంటే, మరోవైపు హాస్టళ్ల నిర్వహణపై యజమానులు మల్లగుల్లాలుపడుతున్నారు. కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ల సరఫరా బుధవారం నుంచి నగరంలో దాదాపుగా ఆగిపోవడంతో హాస్టళ్ల నిర్వహణ కష్టంగా మారింది.గ్యాస్ వినియోగం ఎక్కువ అయ్యే దోసె, పూరీ, చపాతీ వంటకాలను తాత్కాలికంగా అన్ని హాస్టళ్లలో నిలిపివేసినట్లు సమాచారం. గ్యాస్ కొరత తీరేవరకు అన్నం, సాంబారు, కూరతో సాధారణ భోజనాన్ని మాత్రమే అందించగలమని ఐటీకారిడార్‌లోని హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ప్రకటించారు. చికెన్, కోడిగుడ్డుకూర, వేపుళ్లు వంటి అదనపు వంటలను నిలుపుదలచేస్తున్నట్లు తెలిపారు. టీ, కాఫీ లాంటివాటిని అందించలేమని వెల్లడిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో మూడు, నాలుగు రోజులుగా సిలిండర్ల బుకింగ్ కావడం లేదని ప్రజలు వాపోతున్నారు. సర్వర్ డౌన్‌తో బుకింగ్ కావడం లేదంటున్నారు. వాట్సాప్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం ఉన్నా కావడం లేదంటున్నారు.ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని బావర్చి హోటల్‌ను బుధవారం మూసేశారు. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగానే మూసేసిన్నట్లుగా తెలిసింది. ప్రముఖ ప్యారడైజ్ హోటల్స్ అన్ని బ్రాంచీలలో టీ అమ్మకాలను నిలిపివేశారు. ఐటీసీ సంస్థ కూడా వివిధ ప్రాంతాల్లో గల సంస్థ హోటల్స్‌లో గ్యాస్ కొరత కారణంగా లంచ్, డిన్నర్ ఉండదని ప్రకటించింది. ఒకవేళ దొరికినా కొన్ని ప్రాంతాల్లో రూ. 4 వేలకు, మరికొన్ని ప్రాంతాల్లో రూ. 3,500కు విక్రయిస్తున్నారు. 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర సాధారణంగా రూ.2105ల వరకు ఉంది. బుధవారం నుంచి కమర్షియల్ సిలిండర్ల సరఫరా పూర్తిగా బంద్ అయింది. పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను నిలిపివేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా లేకపోవడం, మార్కెట్‌లో అధిక ధర ఉండడంతో కొనుగోలు చేయలేక పలు హోటల్స్ మూత పడుతున్నాయి. సిలిండర్ కొరతతో హోటల్స్ మూసేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు. అవసరమైతే అవసరమైతే కట్టెల పొయ్యి వి□ద వంట చేస్తామని చెప్పారు. ఇక పలు ప్రాంతాల్లో టిఫిన్ సెంటర్‌లో కమర్షియల్ సిలిండర్ సరఫరా లేకపోవడంతో హోటల్ మూసివేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టిఫిన్ సెంటర్ బందు చేసుకోవాల్సి వస్తదేమోనని ఆందోళన చెందారు. అఫ్జల్‌గంజ్, బేగంబజార్‌లో కొన్ని టిఫిన్ సెంటర్లలో గ్యాస్ లేకపోవడంతో మూసేస్తున్నారు. వేల రూపాయలు పెట్టి సిలిండర్ కొనుగోలు చేసి వ్యాపారం ఎలా చేస్తామని చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్ల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ కొరతతో పలు ప్రాంతాల్లో బిర్యానీ సెంటర్లు మూతపడ్డాయి. పలు ప్రాంతాల్లో వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ గ్యాస్



సిలిండర్లను వినియోగిస్తున్నారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లు దొరక్కపోవడంతో టీ షాపులు, బండి వ్యాపారులు, టిఫిన్ సెంటర్ల నిర్వహకులు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాడుతున్నారు. కొందరూ గ□హ వినియోగదారులు 14కిలోల గ్యాస్ సిలిండర్‌ను రూ.1800ల వరకు అమ్ముతున్నారు. గ్యాస్ సిలిండర్ల కొరతతో హోటళ్లు మూత పడుతున్నాయి. గ□హావసరాల సిలిండర్ల సరఫరా తగ్గింది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అయితే రూ.5 భోజనానికి ఇబ్బంది ఉండదని జీహెచఎంసీ వర్గాలు చెబుతున్నాయి.విద్యుత్‌తో నడిచే యంత్రాలతో భోజనం తయారు చేస్తున్న ద□ష్ట్యా గ్యాస్ కొరత ప్రభావం తయారీపై ఉండబోదని జీహెచఎంసీ అధికారి ఒకరు తెలిపారు. సిలిండర్లకు ప్రత్యామ్నాయ మర్గాలను నిర్వాహకులు అన్వేషిస్తున్నారని అవి□ర్‌పేట హాస్టళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజారావు చెబుతున్నారు. బుధవారం అవి□ర్‌పేట ప్రాంతంలోని హాస్టల్ నిర్వాహకులు 120కుపైగా ఎలక్ట్రికల్ స్టౌలు కొనుగోలు చేసినట్లు సమాచారం. కొందరు కట్టెల పొయ్యి ఏర్పాటుచేసుకున్నారని దుర్గానగర్ హాస్టళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ చెప్పారు. గ్యాస్ కొరత నేపథ్యంలో హాస్టళ్ల యజమానులంతా ఒక్కటయ్యారు. నిర్వహణ విషయంలో తాత్కాలిక నిబంధనలు రూపొందించి అమలుచేస్తున్నారు. విద్యా, ఉద్యోగ అవకాశాల కోసం నగరానికి వచ్చిన యువతకు ఆశ్రయమిచ్చే పేయింగ్ గెస్ట్ హాస్టళ్ల నిర్వహణ ఇప్పుడు మరింత భారంగా మారింది. మహారాష్ట్ర, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి కోర్సులు నేర్చుకోడానికి వచ్చే విద్యార్థుల సంఖ్య ఏడాదిగా బాగా తగ్గింది. దాంతో □ప్రైవేటు హాస్టళ్ల వ్యాపారం మందకొండిగా నడుస్తోంది. గ్యాస్ కొరత మమ్మల్ని మరింత నష్టాల్లోకి నెడుతుంది. ప్రత్యామ్నాయ మార్గాలను వెతుకుతున్నాం. హాస్టల్‌లో ఉంటున్నవారికి అన్నం, కూర, సాంబారైనా వడ్డించడానికి ప్రత్నిస్తున్నాం అంటున్నారు.

# రైతులను బలహీనం చేసేలా చట్టాలు

## కౌలు రైతులను విస్మరిస్తున్న పాలకులు

## వ్యవసాయరంగం మరింత సంక్షోభంలోకి నెట్టే చర్యలు

అమరావతి, నినాదం:

పేద రైతు, కౌలు రైతు కేంద్రంగా ఉన్న వ్యవసాయాన్ని చట్టాల ద్వారా కార్పొరేట్లకు కట్టబెట్టడానికి మార్గం సిద్ధం చేస్తున్నారనేది స్పష్టంగా తెలుస్తుంది. వ్యవసాయ సంక్షోభం, యువరైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయేగాని తరగడం లేదు. అందుకుగల కారణాలను, పరిష్కారాలను కనిపెట్టడంలో ప్రభుత్వం వైపు నుండి వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. చంద్రబాబు నాయుడు రాష్ట్ర అసెంబ్లీలో 'డిజిటల్ అగ్రికల్చరల్ మిషన' పత్రాన్ని ప్రవేశ పెట్టినప్పుడు కొన్ని ముఖ్యాంశాలను ప్రస్తావించారు. స్వర్ణాంధ్ర 2047 సాధించే సమయానికి వ్యవసాయరంగంపై ఆధారపడే జనాభా 60 శాతం నుండి 10 శాతానికి పడిపోతుందని అంచనా వేస్తున్నారు. నేడున్న వ్యవసాయ భూములు కూడా 30 శాతం చాలవని అంటున్నారు.. మిగతాది అవసరం లేదన్న ధోరణి కనిపిస్తోంది. అంటే ఆ భూములను ఎవరికైనా అమ్ముకోవచ్చన్న ధోరణి కనిపిస్తోంది. వ్యవసాయ రంగంలో మిగిలిపోయే మిగతా 50 శాతం జనాభాను పట్టణాలకు తరలించి వారిని చీప్ లేబర్‌గా వాడుకోవచ్చన్న దుర్మార్గ ఆలోచన కూడా ఇందులో ఇమిడి ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం ఈ సంవత్సరం 100 లక్షల ఎకరాలను అమ్మకానికి సిద్ధం చేసింది. నూతన నీటి విధానం' ప్రకారం కాలువలకు, పొలాలకు మీటర్లు పెట్టి నీటి వాడకాన్నిబట్టి రైతుల నుండి చార్జీలు వసూలు చేస్తారు. పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి కంపెనీల నుంచి పెట్టుబడులు ఆహ్వానిస్తారు. ఈ విధానం పేద రైతులకు వ్యతిరేకమైనదిగా గుర్తించాలి. అప్పుడు సాగునీరు చాలా ఖరీదైనదిగా మారుతుంది. ఇకపోతే విత్తన బిల్లు 2025' చూస్తే రైతులకు ఆందోళన కలుగుతుంది. విద్యుత్ సవరణ చట్టం 2025' ప్రకారం మొత్తం విద్యుత్ వ్యవస్థను ప్రైవేటీకరించడం ప్రధానాంశం. ఐదు సంవత్సరాలలో క్రాస్ సబ్సిడీని రద్దు చేయాలనేది మరో కీలకాంశం. ఇది మెట్ట ప్రాంతాలలో, గిరిజన ఏరియాలో, వెనుకబడ్డ ప్రాంతాలలో చిన్న రైతుల పంపుసెట్లు, లిఫ్ట్‌ల వ్యవసాయాన్ని బాగా దెబ్బతీస్తుంది. ఎరువుల విధానం 2025' ప్రకారం ఎరువులపై ప్రభుత్వ నియంత్రణ తొలగించారు. సకాలంలో రైతులకు అందకపోయినా, ఉండాల్సిన నాణ్యత లేకపోయినా, ధర పద్ధతులలో తేడాలున్నా ప్రభుత్వ యంత్రాంగానికి బాధ్యత లేదు. ఇప్పుడు ఈ విధానంలో అదనంగా నానో లిక్విడ్ యూరియాను ప్రవేశపెట్టింది. దాంట్లో నత్రజని 45 శాతం నుంచి 4 శాతానికి తగ్గుతుంది. యూరియాపై ప్రభుత్వ సబ్సిడీ మొత్తం తగ్గించి నగదు బదిలీ పథకం పెట్టాలని కేంద్రం రాష్ట్రా□లను కోరుతోంది. నానో యూరియా తీసుకున్న రాష్ట్రంలో బస్తాకు రూ.800 సబ్సిడీ ఇస్తానని ప్రకటించింది. ప్రక□తి విపత్తుల చట్టం 25, సెక్షన్ 12లో బాధితులను ఆదుకోవడానికి వున్న సూచనలు తొలగించారు. సెక్షన్ 13లో పంటలు కోల్పోయిన రైతులకు చెందిన రుణాలు వాయిదా వేసి తిరిగి పంట రుణాలు రీషెడ్యూల్ చేసే చాప్టర్‌ను తొలగించారు. ఇరవై నెలల్లో ఇన్ని చట్టాలు చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి గుండెకాయ లాంటి కౌలు రైతులకు ప్రభుత్వ వ్యవసాయ పథకాలు అందించే చట్టం చేయకపోవడం దారుణం.

# యుద్ధ డిమాండ్లను అంగీకరించాల్సిందే

**అప్పుడే యుద్ధ విరమణకు అంగీకరిస్తాం**
**ఇరాన్ విషయంలో దుందుడుకు చర్యలు అంగీకరించం**
**ప్రపంచానికి తేల్చిచెప్పిన ఇరాన్ నాయకత్వం**
**పరస్పరదాడులతో కొనసాగుతున్న ఉద్రిక్తతలు**
**రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి**
**మరిన్ని దాడులు చేస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు**

**టెహ్రాన్, నినాదం:**

ఇరాన్ వర్సెస్ ఇజ్రాయెల్, అమెరికా దేశాల మధ్య యుద్ధం 13వ రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు చేస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 1300 మంది ఇరానీయులు చనిపోయినట్లు తెలుస్తోంది. ఇరాన్ కూడా ఏమాత్రం వెనక్కు తగ్గటం లేదు. రెండు దేశాలపై విరుచుకుపడుతోంది. అరబ్ దేశాలలోని అమెరికా ఎయిర్‌బేస్‌లపై దాడులు చేస్తోంది. యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయిల్, గ్యాస్ ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక ప్రకటన చేశారు. యుద్ధానికి ముగింపు పలకాలంటే తమ షరతులకు అంగీకరించాల్సిందేనని తేల్చి చెప్పారు. భవిష్యత్‌లోనూ తమ దేశంపై ఎవరూ దాడులు చేయకూడదని అన్నారు. తమ న్యాయపర హక్కులను ప్రపంచం గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమాసియాలో శాంతి, భద్రతలకు ఇరాన్ కట్టుబడి ఉందన్నారు. అయితే, ఇరాన్ భద్రతకు గ్యారెంటీ ఇస్తేనే యుద్ధం ఆపుతామని చెప్పారు. రష్యా అధ్యక్షుడు పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌తో ఫోన్‌లో మాట్లాడినపుడు కూడా ఇదే విషయం చెప్పామని అన్నారు. ఈ క్రమంలో పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు నానాటికీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, దాని మిత్ర దేశాల నౌకలపై ఇరాన్ దాడులు తీవ్రమవుతున్నాయి. తాజాగా ఇరాక్ ప్రాదేశిక జలాల్లో రెండు ట్యాంకర్లపై 'సూసైడ్ బోటు'తో దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ భారతీయుడు మ□తిచెందడం గమనార్హం. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాక్ తీరం సవి□పంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడికి గురైన నౌకలను అమెరికాకు చెందిన సేఫ్‌సీ విష్ణు, గ్రీస్‌కు చెందిన జెఫిరోస్‌గా గుర్తించారు. సేఫ్‌సీ విష్ణు నౌక మార్షల్ ఐలాండ్స్ జెండాతో ఉండగా.. జెఫిరోస్‌పై మాల్టా జెండా ఉంది. ఈ నౌకలు తీరంలో చమురు సేకరిస్తుండగా పేలుడు పదార్థాలతో ఉన్న 'సూసైడ్ బోటు' వీటిని ఢీకొట్టినట్లు అంతర్జాతీయ వి□డియా కథనాలు వెల్లడించాయి. దీంతో భారీగా పేలుడు సంభవించి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో రెండు నౌకల్లో ఉన్న 38 మంది సిబ్బందిని రెస్క్యూ టీం సభ్యులు కాపాడారు. ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. మ□తుడిని భారతీయుడిగా గుర్తించారు. అయితే, అతడి పూర్తి వివరాలు మాత్రం తెలియరాలేదు. ఈ దాడి తమ పనేనని ఇరాన్ (ఎసజీని) ప్రకటించింది. ఈ మేరకు తమ అధికారిక వి డియాలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి పర్షియన్ గల్ఫ్, హర్మూజ్ జలసంధి మార్గంలో ప్రయాణించే చమురు నౌకలపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. బుధవారం కూడా మూడు కమర్షియల్ నౌకలపై డ్రోన్ దాడులు జరిగాయి. వీటిల్లో ఓ నౌక థాయ్ జెండాతో భారత్‌కు వస్తుండగా.. యూఏఈ తీరంలో దాడి జరిగింది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబాకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం ప్రకారం.. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అమెరికా డిమాండ్లకు ఒప్పుకోవా లని ట్రంప్ స్పష్టం చేశారు. న్యూక్లియర్ వెపన్స్ ప్రోగ్రామ్‌ను ఇరాన్ పూర్తిగా ఆపేయాలన్నారు. అలా జరగని పక్షంలో చావు తప్పదని హెచ్చరించారు. ఫిబ్రవరి 28వ తేదీ లాంటి దాడులు మరోసారి జరుగుతాయని చెప్పారు. ఇజ్రాయెల్ సాయంతో మొజ్తాబాను చంపేస్తామని తేల్చి చెప్పారు.

## నిరసలను లెక్క చేయని అమెరికా అధ్యక్షుడు

**వాణిజ్య సుంకాలపై కోర్టు తీర్పు బేఖాతర్**
**సెక్షన్ 301 తో దాడికి దిగబోతున్న ట్రంప్**

వాషింగ్టన్ :

ప్రపంచ దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎడాపెడా విధించిన సుంకాలు చెల్లవంటూ అగ్రరాజ్య సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన క్రమంలో ట్రంప్ కొత్త ఎత్తులు వేస్తున్నారు. యుద్ధంతో దేశీయంగా తీవ్ర నిరసనలు వస్తున్నా లెక్క చేయడం లేదు. ఇతరదేశాలపై ఎలాగైనా టారిఫ్‌లు వసూలుచేయాలని కంకణం కట్టుకున్న ట్రంప్.. ఇందుకోసం కొత్తదారులు వెతుకుతున్నారు. తాజాగా 'సెక్షన్ 301' ఆయుధాన్ని బయటకు తీశారు. దీనికింద భారత్, చైనా సహా 16 వాణిజ్య భాగస్వామ్య దేశాలపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు అమెరికా వాణిజ్య శాఖ ప్రతినిధి జెమిసన్ గ్రీర్ కీలక ప్రకటన చేశారు. 1974 వాణిజ్య చట్టంలోని సెక్షన్ 301 కింద.. భారత్, చైనా, యూరోపియన్ యూనియన్, సింగపూర్, స్విట్జర్లాండ్, నార్వే, ఇండోనేసియా, మలేసియా, కాంబోడియా, థాయ్‌లాండ్, దక్షిణ కొరియా, వియత్నాం, తైవాన్, బంగ్లాదేశ్, మెక్సికో, జపాన్ దేశాలపై ఈ దర్యాప్తు జరగనుందని గ్రీర్ వెల్లడించారు. కాగా.. ఈ జాబితాలో కెనడా లేకపోవడం గమనార్హం. ఇతర దేశాలు అనుసరిస్తున్న అన్యాయమైన వాణిజ్య విధానాలను సవాలు చేసేందుకు అమెరికాకు ఉన్న శక్తిమంతమైన ఆయుధమే ఈ సెక్షన్ 301. తమ వాణిజ్య భాగస్వాములు అనుసరిస్తున్న ట్రేడ్ పాలసీలు అమెరికా వ్యాపారాలు, ప్రయోజనాలకు నష్టం కలిగిస్తున్నాయా? అనేదానిపై ఈ చట్టం కింద అమెరికా దర్యాప్తు చేసేందుకు వీలు లభిస్తుంది. ఒకసారి దర్యాప్తు ప్రారంభించిన తర్వాత.. అన్యాయమైన వాణిజ్య విధానాలపై అగ్రరాజ్యం సాక్ష్యాలను సేకరించే పనిలో ఉంటుంది. ఏదైనా దేశం తమకు నష్టం కలిగించేలా ట్రేడ్ పాలసీలను అనుసరిస్తుందని తేలితే.. ప్రపంచ వాణిజ్య సంస్థ అనుమతి లేకుండానే ఆ దేశంపై ఏకపక్షంగా చర్యలు తీసుకునేందుకు ఈ చట్టం కింద అధికారం ఉంటుంది. అలాంటి దేశాలపై చట్టబద్ధంగా భారీ సుంకాలు విధించడం లేదా ప్రతీకార చర్యలు తీసుకునేందుకు అమెరికాకు మార్గం లభిస్తుంది. చైనా లాంటి ప్రత్యర్థులతో పాటు భారత్ వంటి మిత్రపక్షాల పైనా అమెరికా ఈ దర్యాప్తు చేపట్టడం చర్చకు దారితీసింది. భారత్‌లోని కొన్ని వాణిజ్య విధానాల వల్ల మన మార్కెట్లపై అమెరికాకు పరిమితులు ఉంటున్నాయని చాలాకాలంగా అగ్రరాజ్యం ఆందోళన వ్యక్తంచేస్తోంది. కొన్ని ఉత్పత్తులపై భారత్ అమలు చేస్తోన్న అధిక సుంకాలు, స్థానిక తయారీ, డేటా స్టోరేజీ, టెక్నాలజీ నిబంధనలు వంటివాటిపై అమెరికా అభ్యంతరాలు తెలుపుతోంది. ఈ అంశాల పైనే కొన్నేళ్లుగా ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. అయితే, తాజా దర్యాప్తుతో భారత్‌పై వెంటనే పెనాల్టీలు పడే అవకాశం లేనప్పటికీ.. భవిష్యత్తులో కొన్ని రంగాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదం ఉంది. దీంతో ఆయా రంగాల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.





# అందంగా కనిపించాలంటే..!

## ఈ తప్పు మీరూ చేస్తున్నారా?
## జాగ్రత్త.. మొటిమలు చుట్టేస్తాయ్

అందంగా కనిపించాలంటే చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. అయితే నేటి వేగవంతమైన జీవనశైలిలో చర్మ సంరక్షణకు అధిక మంది తగినంత సమయం కేటాయించలేకపోతున్నారు. దీంతో ఇది అనేక చర్మ సమస్యలకు దారితీస్తుంది. అయితే మీ జీవనశైలిలో ఈ ఒక్క తప్పు నివారించకపోతే చర్మ సమస్యలను ఎన్నటికీ కంట్రోల్ చేయలేరు.





ముఖ్యంగా మగువలు మెరిసే చర్మాన్ని కోరుకుంటారు. మంచి చర్మాన్ని పొందడానికి అనేక ఇంటి చిట్కాలను పాటిస్తుంటారు. అయితే తెలిసీ తెలియక చేసే కొన్ని పొరబాట్ల కారణంగా చర్మం మెరుగుపడటానికి బదులుగా చెడిపోవడం కనిపిస్తుంది.

మార్కెట్లో దొరికే వివిధ రకాల సీరమ్‌లు, యాసిడ్‌లు, క్రీములు చర్మాన్ని మెరుగుపర్చడానికి బదులుగా మరింత దిగజార్చుతాయి. బదులుగా విటమిన్ సి, రెటినోల్.. ఇవి రెండూ వాడితే చర్మ సంరక్షణకు భలేగా పని చేస్తాయి.

అయితే ఈ రెండింటినీ కలిపి ఉపయోగిం చకూడదు. విటమిన్ సి ఉదయం సూర్యరశ్మిని కాపాడటానికి, ప్రకాశానికి మంచిది. కొల్లాజెన్‌ను పెంచడానికి రాత్రిపూట రెటినాల్‌ను ఉపయోగించాలి. ఈ రెండింటినీ కలిపి ఉపయోగిస్తే చర్మం ఎర్రగా మారి చికాకు, పొడి చర్మం వంటి సమస్యలను కలిగిస్తుంది. దీనివల్ల సమస్యలు తలెత్తుతాయి.

సకాలంలో ఈ తప్పును నివారించకపోతే సమస్య మరింత తీవ్రమవుతుంది. ముఖంపై మొటిమలు వచ్చే అవకాశం కూడా ఉంది. కాబట్టి ఈ రెండింటిని ఉపయోగించేటప్పుడు తగిన జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ఫటాఫట్ 5 నిమిషాల్లో రెడీ..
## దూదిలా మెత్తగా.. కానీ శరీరానికి ఉక్కులా..

కావాల్సిన పదార్థాలు :
పచ్చి శెనగపప్పు , అర టీ స్పూన్ ఆవాలు , అర టీ స్పూన్ జీలకర్ర , క్యారెట్ తరుగు , పచ్చిమిర్చి పేస్ట్, ఒక కప్పు పెరుగు, ఒక కప్పు మినపప్పు, రెండు కప్పులు రాగి పిండి , కరివేపాకు ఆకులు, ఒక కప్పు బొంబాయి రవ్వను తీసుకోవాలి.

ముందుగా స్టవ్ వెలిగించి దాని మీద ఒక పాన్ పెట్టి దానిలో ఆయిల్ వేసి అది వేడయ్యాక ఒక టీ స్పూన్ శెనగపప్పు, 1 టీ స్పూన్ మినపప్పు, కొద్దిగా ఆవాలు, జీలకర్ర వేసి పోపు పెట్టాలి. ఆ తర్వాత దానిలో పచ్చిమిర్చి ముక్కలు, క్యారెట్ ముక్కలు కూడా వేసి బాగా వేయించాలి



ఇప్పుడు దానిలో ఒక కప్పు బొంబాయి రవ్వ , పది నిముషాలు ఉంచి బాగా వేయించండి. కొద్దీ సేపటి తర్వాత ఒక కప్పు రాగి పిండి, 5 నిముషాలు వేయించాక కొత్తిమీర ఆకులు కూడా ఉంచి వేయించి, కిందకి దించి 5 నిముషాలు చల్లారనివ్వాలి.

ఆరిపోయిన తర్వాత దానిలో రుచికి సరిపడా ఉప్పు, 2 కప్పుల పెరుగు, రెండు గ్లాస్ లు నీళ్లు పోస్తూ మూతపెట్టి 20 నిమిషాలు పక్కన దీనిని పెట్టుకోండి. ఆ తర్వాత మూత దీనిలో కొంచం సోడా ఉప్పు, ఇడ్లీ పిండి లాగా చేతులతో కలుపుకోవాలి.

ఆ తర్వాత ఇడ్లీ వేసే పాత్ర తీసుకుని వాటిలో గరిటె తో పెట్టి ఉడికించుకోవాలి. 10 నిముషాల్లో రాగి ఇడ్లీ రెడీ అవుతుంది. అయితే, మీరు ఇడ్లీ వేసేటప్పుడు పలుచటి దుస్తువు అయితే మంచిది. ఇడ్లీలు దూదిలా మెత్తగా వస్తాయి. తినడానికి చాలా బావుంటాయి.

## హాట్ సమ్మర్ సూపర్ ఫిట్ చేసే కర్రీ.. గ్యాస్ కూడా అవసరంలే..

ముందుగా పచ్చి చింతపండును తీసుకుని దానిని నీటితో శుభ్రపరచి ఒక చిన్న నిమ్మకాయంత చింతను తీసుకుని 20 నిముషాలు నానాబెట్టుకోవాలి. ఆ తర్వాత ఐదు సార్లు నీటిని కలుపుతూ ఆ రసాన్ని ఒక పాత్రలోకి తీసుకోవాలి.

మసాలా రెడీ చేసుకోవాలి :
ఇప్పుడు గ్రైండ్ లేదా రోట్లో 6 వెల్లుల్లి రెబ్బలు, 4 పెద్ద ఉల్లిపాయలు, రెండు టేబుల్ స్పూన్స్ జీలకర్ర, అర టేబుల్ స్పూన్ మిరియాలు, 7 పచ్చిమిర్చి, అర కట్ట కొత్తిమీర, కరివేపాకు ఆకులు కూడా



వేసి కొద్దిగా పేస్ట్ మాదిరి దంచుకోవాలి.

ఇక ఇప్పుడు ముందుగా పక్కన పెట్టుకున్న చింతపండు రసంలో ఈ నూరిన పేస్ట్ మిశ్రమాన్ని వేసి, రుచికి సరిపడా ఉప్పు, అర టీ స్పూన్ పసుపు, కొద్దిగా తురిమిన బెల్లాన్ని వేసి బాగా మిక్స్ అయ్యేలా కలపాలి.

తాలింపు పెట్టకుండానే కలపొచ్చు: స్టవ్ వెలిగించి పాన్ వేసి దానిలో మూడు టేబుల్ స్పూన్స్ ఆయిల్ వేసి, పచ్చి ఆవాలు, జీలకర్ర, నాలుగు ఎండుమిర్చి, కరివేపాకు ఆకులు, అర టీ స్పూన్ పసుపు, ఈ రసం మిశ్రమంలో మిక్స్ అయ్యేలా బాగా కలుపుకోవాలి.

# విటమిన్ బి12 కోసం ట్యాబ్లెట్లు వద్దు..!

## ఇలాంటి ప్రకృతి చిట్కాలు పాటించారంటే ..

**ప్రస్తుత కాలంలో విటమిన్ బి12, విటమిన్ డి లోపాలు సర్వసాధారణం అయిపోయాయి. అయితే, వీటికి ట్యాబ్లెట్లు లేదా ఇంజెక్షన్లు తీసుకోవడం కేవలం ఒక వ్యాపారమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన ఆహారపు అలవాట్లను మార్చుకుంటే శరీరమే సహజంగా ఈ విటమిన్లను తయారు చేసుకుంటుందని చెబుతున్నారు. వైద్యం అనేది వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో మన పూర్వీకులు అందించిన సాంప్రదాయ ఆహారమే మనల్ని కాపాడుతుందని సూచిస్తున్నారు. అందుకోసం ఎలాంటి ఆహారాలు తీసుకోవాలి..? నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ చూద్దాం..**



విటమిన్ బి12 అనేది నరాల ఆరోగ్యం, రక్త కణాల తయారీకి చాలా అవసరం. అలాగే కండరాల బలం పెంచి మీకు శక్తిని అందించడంలో విటమిన్ బి12 సహాయపడుతుంది. బి12 అనేది బయటి నుండి వచ్చేది మాత్రమే కాదు, మన పేగుల్లో ఉండే సూక్ష్మజీవుల ద్వారా తయారయ్యేది. మనం కొబ్బరి పాలు లేదా నువ్వుల పాలు తాగడం ద్వారా ఈ బ్యాక్టీరియాను వృద్ధి చేయవచ్చు. ముఖ్యంగా కొబ్బరి పాలతో చేసిన పెరుగును వారానికి రెండు సార్లు తీసుకోవడం వల్ల బి12 లోపం తలెత్తదని నిపుణులు చెబుతున్నారు.

నువ్వులను మహత్వకరమైన పదార్థంగా ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వారానికి ఒక నువ్వుల లడ్డు తినడం వల్ల క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులు దరిచేరవని




అంటున్నారు. ఇది నువ్వుల గ్యారెంటీ అంటున్నారు నిపుణులు. అలాగే నరాల బలహీనత, పార్కిన్సన్స్ వంటి సమస్యలతో బాధపడేవారు నువ్వుల నూనెను వాడటం ద్వారా అద్భుత ఫలితాలు పొందవచ్చని తెలిపారు.

ఇకపోతే, మన శరీరం, ఆరోగ్యానికి అన్ని రకాల విటమిన్లు తప్పనిసరి అంటున్నారు నిపుణులు. ఇందుకోసం సిరిధాన్యాల ఆహారం కూడా తప్పనిసరిగా తీసుకోవాలని చెబుతున్నారు. ఇందులో కొర్రలు, అరికెలు, సామలు వంటి సిరిధాన్యాలను గంజి రూపంలో తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే, రాత్రిపూట చీకటి గదిలో నిద్రపోవడం వల్ల మెదడులో అవసరమైన రసాయనాలు ఉత్పత్తి అయ్యి గాఢ నిద్ర పడుతుంది. మునగాకు, రావి ఆకు, గరిక వంటి కషాయాలు తాగడం వల్ల పిసిఓడి, ఇతర దీర్ఘకాలిక సమస్యలు తగ్గుతాయని చెబుతున్నారు.



## ఈ టిప్స్ పాటిస్తే మీ కిడ్నీలు సేఫ్..!
## లేదంటే డేంజర్లో పడ్డట్టే



ప్రతి యేటా మార్చి 12 న దీని గురించి చెబుతుంటారు. ఈ రోజున కిడ్నీ సమస్యలు రాకుండా ఉండాలంటే ఎలాంటి ఫుడ్స్ తినాలి. అసలు ఏవేం తీసుకోవాలి అనే విషయాల గురించి ప్రతి చోటా అవగాహనా కార్యక్రమాలు చేస్తుంటారు.

కిడ్నీలకు పనికొచ్చే ఆహారం తినాలని వైద్యులు కూడా హెచ్చరిస్తున్నారు. ఇవి కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఆకుకూరలు, పండ్లు తృణ ధాన్యాలను అధికంగా తీసుకోవాలి. దీని వలన శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. అలాగే, కిడ్నీల కూడా బలంగా ఉంటాయి.

మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ 20 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. ఇలా చేస్తే కిడ్నీలు బలంగా, ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే, ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి. కాబట్టి, ఉదయం లేవగానే వ్యాయామం చేయండి.

నీళ్లు : ఉదయం లేవగానే టీ , కాఫీ కంటే ఒక గ్లాస్ లేదా రెండు గ్లాసులు మంచి నీళ్లను తాగండి. ఇలా తాగితే కిడ్నీలపై ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉంటుంది. అలాగే, కిడ్నీల్లో ఉండే వ్యర్థాలన్ని బయటకు పంపిస్తాయి.



అలాగే, రోజులో నాలుగు లీటర్ల నీళ్లను తాగండి.

# బేర్ ఖాతాలోకి మరో రోజు...

నినాదం మార్కెట్

# సెన్సెక్స్ 830 పాయింట్లు పతనం

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి తీవ్ర అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఇరాన్, అమెరికా- ఇజ్రాయెల్ యుద్ధం రోజురోజుకూ తీవ్రతరం అవుతుండడం, ఎఫ్ఐఐల విక్రయాలు కొనసాగుతుండడం వంటివి ప్రతికూల ప్రభావం చూపాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు మరోసారి భగ్గుమనడం కూడా సెంటిమెంట్ దెబ్బతీసింది. దీంతో దేశీయ స్టాక్ మార్కెట్‌లు బేర్‌గుప్పిట్లోకి వెళ్లాయి. సందట్లో సడేమియా అన్నట్లు భారత్ సహా 16 దేశాల వాణిజ్య పద్ధతులపై ట్రంప్ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించడంతో కొత్త టారిఫ్ భయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ ఓ దశలో 900 పాయింట్లకు పైగా పతనమైంది. నిఫ్టీ 23,650 దిగువకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 76,369.65 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,863.71) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 75,871.18 వద్ద కనిష్ఠాన్ని



తాకిన సూచీ.. చివరికి 829.29 పాయింట్ల నష్టంతో 76,034.42 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 227.70 పాయింట్ల నష్టంతో 23,639.15 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 92.17గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, అల్ట్రాటెక్ సిమెంట్ స్టాక్స్ ప్రధానంగా నష్టపోయాయి. ఎన్టీపీసీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, రిలయన్స్ స్టాక్స్ లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 96.50 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5185 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవీ..**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలతో చమురు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తమ వద్ద ఉన్న వ్యూహాత్మక నిల్వలను విడుదల చేసేందుకు పలు దేశాలు నిర్ణయం తీసుకుంటున్నప్పటికీ.. గురువారం చమురు ధరలు దూసుకెళ్లాయి. ఓ దశలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు దాటింది.

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రమవుతుండటం బుధవారం అమెరికా మార్కెట్లలో నాస్‌డాక్ మినహా మిగతా సూచీలన్నీ నష్టాల్లో ముగిశాయి. దీంతో నేటి ఆసియా మార్కెట్లతో పాటు మన దేశ స్టాక్ మార్కెట్‌పై ప్రభావం పడింది.

ట్రంప్ విధించిన టారిఫ్‌లు చెల్లవంటూ అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత అక్కడి సర్కారు మరో నిర్ణయం తీసుకుంది. అన్యాయమైన వాణిజ్య పద్ధతులను అనుసరిస్తున్నారని ఆరోపిస్తూ భారత్‌తో సహా 16 దేశాల ఆర్థిక వ్యవస్థలపై దర్యాప్తునకు ఆదేశించింది. కొత్త టారిఫ్‌లు విధించేందుకు ఇది మరో మార్గం కానుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయం కూడా మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

ఏప్రిల్ 1 నుంచి పెరగనున్న
## ఆడి కార్ల ధరలు



దిల్లీ: జర్మనీకి చెందిన ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి (ూబసఱ) వాహన ధరల్ని పెంచుతున్నట్లు ప్రకటించింది. భారత్‌లో విక్రయిస్తున్న అన్నిరకాల మోడళ్లపై 2 శాతం వరకు ధరలు పెంచుతామని వెల్లడించింది. పెరిగిన ధరలు ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆడి ఇండియా బ్రాండ్ డైరెక్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ ఓ ప్రకటనలో తెలిపారు. దేశంలో పెరుగుతున్న ధరలు, డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ హెచ్చుతగ్గులే ఇందుకు కారణమని పేర్కొన్నారు. భారత్‌లో లగ్జరీ కార్లతో పాటు ఎస్‌యూవీలను ఆడి విక్రయిస్తోంది. క్యూ3 ఎస్‌యూవీ నుంచి ఎస్‌యూవీ ఆర్‌ఎస్ క్యూ8 వరకు రూ.43.23 లక్షల నుంచి రూ. 2.34 కోట్ల ధరల శ్రేణిలో వీటిని విక్రయిస్తోంది.

## ర్యాపిడోకు 74 మిలియన్ యాక్టివ్ యూజర్లు.. ఉబర్ కంటే డబుల్




ప్రముఖ క్యాబ్ బుకింగ్ సేవల సంస్థ ర్యాపిడో తన హవా కొనసాగిస్తోంది. జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 మధ్య రికార్డు స్థాయిలో 73.96 మిలియన్ నెలవారీ యాక్టివ్ యూజర్లను నమోదు చేసినట్లు యాప్ ఇంటెలిజెన్స్ సంస్థ సెన్సార్ టవర్ వెల్లడించింది. ఈ విషయంలో ఉబర్, ఓలాను ర్యాపిడో వెనక్కి నెట్టింది. ఉబర్ 39.05 మిలియన్ యాక్టివ్ యూజర్లు, ఓలా 28.15 మిలియన్ యాక్టివ్ యూజర్లతో రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఉబర్‌తో పోలిస్తే ర్యాపిడో యాక్టివ్ యూజర్ల సంఖ్య దాదాపు రెట్టింపు కావడం గమనార్హం.

వారపు యాక్టివ్ యూజర్ల విషయంలోనూ ర్యాపిడోదే అగ్రస్థానం. జనవరి 19 నుంచి ఫిబ్రవరి 22 మధ్య ర్యాపిడోకు 40.07 మిలియన్ యాక్టివ్ యూజర్లు ఉండగా.. ఉబర్ 20.56 మిలియన్, ఓలా 11.63 మిలియన్ యూజర్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. క్యాబ్ సేవల విషయంలో ఒకప్పుడు ఓలా, ఉబర్‌దే హవా. అలాంటి సమయంలో బైక్ ట్యాక్సీ సేవలను ర్యాపిడో ప్రారంభించింది. తర్వాత త్రీ వీలర్, ఫోర్ వీలర్ రైడ్ షేరింగ్‌లోకి ప్రవేశించింది. పట్టణాల్లో తక్కువ దూర ప్రయాణాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం, సులభమైన బుకింగ్ ప్రక్రియ వంటి అంశాలతో వినియోగదారులను ఆకర్షిస్తోంది. తద్వారా ఓలా, ఉబర్ ఆధిపత్యానికి ర్యాపిడో గండి కొట్టింది

# ప్రజాపాలన.... ప్రగతి ప్రణాళికలో మున్సిపల్ చైర్మన్లు, వార్డు మెంబర్లు భాగస్వాములవ్వండి





## మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి వెల్లడి

**మేడ్చల్, కలెక్టరేట్ మార్చి 12 (నినాదం)**

ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించేలా అధికారుల సమన్వయంతో కొత్తగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, వార్డ్ మెంబెర్స్ కృషి చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై నూతన మున్సిపల్ ఛైర్పర్సన్స్, కౌన్సిలర్లు, అధికారులకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఫైజాన్ అహ్మద్, అదనపు కలెక్టర్ రెవిన్యూ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ చంద్రవతి, ట్రాఫిక్ ఏ సి పి వెంకట్ రెడ్డి, జిల్లా మార్కెంటింగ్ ఛైర్మన్ నిర్సింహయాదవ్, జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఎ కమీషన్ సభ్యులు జైపాల్ రెడ్డిలు హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుండి ప్రారంభమైనఈ కార్యక్రమం జూన్ 12 వరకురాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో 5 స్థాయిలలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా & రాష్ట్ర స్థాయి కార్యక్రమాలలో 10 థీమ్స్ గురించి కలెక్టర్ వివరించారు. కీలకమైన ప్రజా సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎంపిక, అర్హతలు పరిశీలించి అధికారులు క్లుప్తంగా వివరంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 99 రోజులపాటు దిగ్విజయం చేసేందుకు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. 99 రోజులపాటు పది అంశాలతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2న గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి ఇందులో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు కీలకంగా ఉండాల్సినందున వారికి సమగ్రంగా అవగాహన కల్పించేందుకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఏమైనా సందేహాలు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. అనంతరం విద్యా, వైద్య, వ్యవసాయం, మహిళ యువత సంక్షేమం పర్యావరణం, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాల పై తమ తమ శాఖల ద్వారా నిర్వహించే కార్యక్రముల పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. పోలీస్, రవాణ, ట్రాఫిక్, ఆర్టీసి శాఖల తరపున డ్రగ్స్ నియంత్రణ, రహదారి భద్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. వ్యర్థ పదార్థాలను అడవులలో వేయకుండా అడవులను పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, మొక్కలను విరివిగా నాటుతూ ప్రకృతిని కాపాడాలని అటవీ శాఖ అధికారులు తెలిపారు. 99 రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై రూపొందించిన పాటలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నూతనంగా ఎన్నికైన ఛైర్మన్లు, వార్డు మెంబర్లు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ కు బస్సుకోసం వినతి

**వికారాబాద్, మార్చి 12(నినాదం)**

జిల్లా పరిధిలోని నవాబుపేట మండల పరిధి గ్రామాలు గంగ్యాడ , పూలపల్లి , నారేగూడ, సిద్దులూర్ గ్రామాలకు ఆర్టీసీ బస్ సౌకర్యం లేనందున విద్యార్థులకు , రైతులకు , ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వికారాబాద్ నుండి సిద్దలూర్ వయా గంగ్యాడ బస్ ను పునరుద్దరించాలని కోరుతూ గురువారం రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆయా గ్రామ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ భీమ్ భరత్ ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఆయన అందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ నాయకులు భానూరి ఉపేందర్ రెడ్డి పూల పల్లి గ్రామ నాయకులు ఏలిమేల మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాపయ్య బుచ్చయ్య, నారేగూడ నాయకులు దశరత్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డి, నాగేందర్, నారేగూడ సర్పంచ్ దశరథ్, గంగ్యాడ సర్పంచ్ మల్లేష్, పూలపల్లి శ్రీనివాస్ రెడ్డి , మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి ప్రదాత బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌కు ధన్యవాదాలు

**కుత్బుల్లాపూర్, మార్చి 12 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో పూర్తిస్థాయి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినందుకుగాను ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కాలనీలోని జీహెచ్ఎంసీ పార్క్ పరిరక్షించడంతో పాటు భూగర్భ డ్రైనేజీ సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టేలా అధికారులను ఆదేశించాలని విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ లోని అన్ని డివిజన్ల లో కోట్లాది రూపాయల నిధులతో గత 12 ఏళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అభివృద్ధి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, కార్యదర్శి కృష్ణ గౌడ్, సంక్షేమ సంఘం సభ్యులు సర్వేశ్వరరావు, జగదీశ్వర రావు, గడ్డం మల్లేష్, రమేష్, వెంకట్ రెడ్డి, బసంత్, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, శ్రీధర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన 11 కెవి విద్యుత్ తీగలను తొలగించేలా చర్యలు తీసుకోవాలి

### కే యం ప్రతాపను కోరిన బస్తీవాసులు

**కుత్బుల్లాపూర్, మార్చి 12 (నినాదం)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్ రోడ్ నెంబర్ 7 లో, జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా విద్యుత్ సబ్ స్టేషన్ అధికారులు ఏర్పాటుచేసిన 11 కె.వి విద్యుత్ తీగల( వైర్ల) వలన తరచూ విద్యుత్ ప్రమాదాలు జరుగుతున్నాయి. విద్యుత్ ప్రమాదాలకు కారణం అవుతున్న 11 కెవి విద్యుత్ తీగలను తొలగింప చేసి స్థానికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ను కోరారు. వెంటనే స్పందించిన కే ఎం ప్రతాప్ జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా విద్యుత్ సబ్స్టేషన్ఇ డి. ప్రేమ్ కుమార్ తో, ఏఇ. ప్రసన్న కుమారి తో చర్చించి బస్తీ వాసులకు ప్రమాదం జరగకుండా తగు చర్యలు వెంటనే చేపట్టమని, బస్తీ వాసులు ఎదుర్కొంటున్న పరిస్థితిని వివరించారు. కే యం ప్రతాప్ విన్నపం మేరకు విద్యుత్ అధికారులు 11 కెవి విద్యుత్ వైరుకు బదులుగా, బస్తీ వాసులు ప్రమాదానికి గురి కాకుండా ఉండే విధంగా నూతన కేబుల్ వైర్ ను వేశారు.దీంతో అయోధ్య నగర్ బస్తీ వాసులు సంతోషంతో ప్రతాప్ నివాసానికి చేరుకొని ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ, శాలువా కప్పి పూల దండతో సత్కరించి, ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అయోధ్యనగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు మాద రమేష్ , అయోధ్య నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిజిలి శంకర్, అచ్చిబాబు, శరబయ్య,లక్ష్మణ్, అరుణ్ గౌడ్, పురుషోత్తం, కృపాల్ యాదవ్, కరీం, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**కాప్రా, మార్చి 12 (నినాదం):**

కాప్రా సర్కిల్ కాప్రా డివిజన్ పరిధిలోని తిరుమల శివపురి కాలనీలో రూ.1 కోటి 48 లక్షల 50 వేల వ్యయంతో బీటి రోడ్డు నిర్మాణ పనులకు, అలాగే శాలివాహన కాలనీలో రూ.95 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు మరియు సీఎస్ నగర్‌లో రూ 30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజ్ వంటి సమస్యలను దశలవారీగా పరిష్కరించి ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ బాలకృష్ణ, ఏఈ స్రవంతి, కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్, కాలనీ ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించండి

### కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌కు కూన శ్రీశైలం గౌడ్ వినతి




**కుత్బుల్లాపూర్, మార్చి 12 (నినాదం)**

నూతనంగా నియమితులైన కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ను జోనల్ కమిషనర్ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూడా శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కుత్బుల్లాపూర్ జోన్ లోని 24 డివిజన్లలో నెలకొన్న సమస్యలు, నూతనంగా చేపట్టవలసిన పనుల గురించి గురువారం జోనల్ కమిషనర్ ను కలిసి పలు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపడతానని హామీ ఇచ్చినట్లు కూనా శ్రీశైలం గౌడ్ కార్యాలయ వర్గాలు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ జోన్ లో చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పనులు, నూతనంగా చేపట్టవలసిన పనుల గురించి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి త్వరితగతిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తామని తెలిపినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, ఐఎన్టియుసి నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వివిధ కాలనీలా అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు మున్సిపల్ అధికారులు, స్థానిక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో లిమ్స్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**రాజేంద్రనగర్, మార్చి 12 (నినాదం):**



సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించి వైద్య సేవలో భాగస్వాములు కావాలని పేద ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పరిధిలోని ఓ ప్రైవేట్ లిమ్స్ హాస్పటల్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, లిమ్స్ హాస్పటల్ యజమాని రామరాజు, డాక్టర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ.... ప్రజలకు అన్ని విధాల వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఆసుపత్రి నిర్వాహకులను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలను అందించేందుకు రాజీవ్ ఆరోగ్య శ్రీ వంటి పథకాలను తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా రాష్ట్రంలోని ప్రజలకు అన్ని విధాల వైద్య సేవలను మరింత అందించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. వైద్య పరంగా రాష్ట్ర ప్రభుత్వం సేవలందించడానికి ముందుంటుందని ఆయన తెలిపారు. లిమ్స్ న్యూరో , సిటీ స్కాన్, మరిన్ని సౌకర్యాలు ఉన్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిమ్స్ హాస్పటల్ నిర్వాహకులు, జబర్దస్త్ , సినీ నటుడు రచ్చ రవి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి యజమాన్యం ఘనంగా శాలువాతో సత్కారాలు చేసింది.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో.... గంజాయి కలకలం

### నిషేధిత గంజాయి పట్టివేత. ఇద్దరి అరెస్టు రిమాండ్ కు తరలింపు

**జవహర్ నగర్, మార్చి 12 (నినాదం):**



జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత గంజాయి తీవ్ర కలకలం లేపింది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం, జవహర్ నగర్ పరిధిలోని అంబేద్కర్ నగర్ ఓపెన్ గ్రౌండ్ దగ్గర గురువారం ఇద్దరు వ్యక్తులు గంజాయితో సంచరిస్తున్నారని విశ్వసనీయమైన సమాచారం మేరకు మహిళా ఎస్సై మౌనిక ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి చూడగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. ఈ మేరకు వారిని అదుపులో తీసుకొని చెక్ చేయగా వారి దగ్గర నుండి ఒక కేజీ 50 గ్రాముల గంజాయి దొరికింది. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి పేర్లు కొల్లిపాక కౌశిక్ , దేవేంద్ర అని తేలింది. ఈ మేరకు వారి నుండి గంజాయి స్వాధీనం చేసుకొని స్టేషన్కు తరలించి విచారణ అనంతరం రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**కొడంగల్, మార్చి 12(నినాదం)**



బొంరాస్ పేట్ మండల పరిధిలోని మెట్లకుంట గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకుడు సాయిరెడ్డి ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పరామర్శించారు.ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు శేరినారాయణ రెడ్డి, రవి గౌడ్, రమణారెడ్డి, బండ శ్రీనివాస్, నర్సింలు, హీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భార్య వేధింపులతో భర్త ఆత్మహత్య

**మల్కాజిగిరి, మార్చి 12 (నినాదం)**



భార్య వేధింపులు తాల లేక భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నేరేడ్ మెట్ లక్ష్మీ నగర్ లో నివసించే శ్రీనివాస్ ప్రైవేటు ఉద్యోగం చేస్తుంటాడు. సొంతూరు మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ 2013లో సట్టపల్లి జ్యోతిని వివాహం చేసుకోగా, వారికి ఒక కుమారుడున్నాడు. అనంతరం భర్త ప్రోత్సాహంతో ఆమె ఎక్సైజ్ సిఐ గా జాబ్ లో చేరింది. ఉద్యోగం వచ్చాక భర్తను దూరం పెడుతూ శ్రీనివాస్ కుటుంబంపై వరకట్న వేధింపులు విడాకులు కేసు పెట్టింది. అతను 4 నెలలుగా భార్యతో దూరంగా ఉంటూ జీవిస్తున్నాడు. ఆమె పెట్టిన కేసుల వల్ల శ్రీనివాస్ ఆవేదనకు గురై సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. సోదరుడు శివకృష్ణ శ్రీనివాస్ మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నేరేడ్ మెట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలకు స్టేషనరీ కిట్స్ పంపిణీ చేసిన సీఐ ప్రశాంత్

**అల్వాల్, మార్చి 12 (నినాదం)**

పదవ తరగతి పరీక్షలు దృష్టిలో పెట్టుకునిఅల్వాల్ పోలీస్ స్టేషన్ సి ఐ ప్రశాంత్ తన సొంత ఖర్చులతో బాలికల ఉన్నత పాఠశాల అల్వాల్ లోని పదవతరగతి విద్యార్థులకు అవసరమగు రైటింగ్ ప్యాడ్స్ , జామెట్రీ బాక్స్, పెన్నులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ మానసికంగా ఎలాంటి ఒత్తిడికి కురికాకుండా అన్ని సబ్జెక్టులు సిద్ధం కావాలంటు విద్యార్థి విద్యార్థినులకు సీఐ ప్రశాంత్ సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం శకుంతల, సునీత, మేరీ, హారతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్‌గా రావుల శేషగిరి నియామకం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావు, ఎంపీ ఈటెలకు కృతజ్ఞతలు తెలిపిన రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, మార్చి 12 (నినాదం)**

బిజెపి రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్‌గా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ని భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం నియమించారు. తనను రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ గా నియామకానికి అవకాశం ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు కు రావుల శేషగిరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రావుల శేషగిరి మాట్లాడుతూ నన్ను ప్రోత్సహించి, మద్దతు ఇచ్చినందుకు పార్టీ పెద్దలందరికీ, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా పాటించి పార్టీ ఉన్నతికి, నాయకత్వానికి, నా శక్తి మేరకు న్యాయం చేస్తానని వివరించారు.

## శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు ఇండియన్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్‌లో ఘన విజయం

**కూకట్ పల్లి, మార్చి 12 (నినాదం):**



శ్రీ చైతన్య స్కూల్, ఎస్పి నగర్ డి.ఎస్. బ్రాంచ్‌కు చెందిన విద్యార్థులు ఇండియన్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షలో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షలో అమల్ కిరణ్ సాహూ గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్‌ను గెలుచుకోగా, భావికా మరియు వరుణ్ మొదటి బహుమతిగా ట్యాబ్ లను సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని, ఆయన చేతుల మీదుగా బహుమతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే విద్యార్థులను ఆశీర్వదిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కీర్తి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివ రామకృష్ణ, ఆర్ఐ పద్మజా, కోఆర్డినేటర్ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ సుభాషిణి, డీన్ హరికృష్ణ, ఇన్‌చార్జ్ అరవింద్, శ్రీనివాస్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కుషాయిగూడ మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించిన బొంతు శ్రీదేవి యాదవ్

**కాప్రా, మార్చి 12 ( నినాదం ) :**

కాప్రా సర్కిల్ కుషాయిగూడ మార్కెట్ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు సుమారు 55 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో వాటిని స్వయంగా వెళ్లి పరిశీలించిన మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. మార్కెట్ ప్రాంతంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు చేపట్టిన ఈ పనులతో వ్యాపారులు మరియు స్థానిక ప్రజలకు ఎంతో సౌకర్యం కలగనుంది. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులు జరుగుతుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ బొంతు శ్రీదేవి యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ కుషాయిగూడ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేసి ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా డివిజన్ లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ (ఏఎంసి డైరెక్టర్) నాగిళ్ళ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచయ్య గౌడ్, బత్తుల శ్రీకాంత్ యాదవ్, మైలారం బాల్ నరసింహ, చిందం బాల నరసింహ, ప్రకాష్ రెడ్డి, క్రాంతి, భాను నేత, ఆకుల బాలరాజు, రామ రెడ్డి, నవనీత రెడ్డి, నిర్మల, మున్నీ, కుషాయిగూడ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గౌడ్, లక్ష్మీ నారాయణ, ఐత రమేష్, రమేష్ గౌడ్, కృష్ణ, రాజి రెడ్డి, రవి నాయక్, మహేష్, సుధాకర్, రవీందర్, రాములు నాయక్, కరుణాకర్ స్థానిక మార్కెట్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పురపాలక పనులను ఆకస్మికంగా తనిఖీ

**పనుల్లో నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు**

**ఇంజనీర్ ఇన్ చీఫ్ భాస్కర్ రెడ్డి**



**మిర్యాలగూడ మార్చి 22(నినాదం):** భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, అమృత్ నీటి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులను పురపాలక శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ భాస్కర్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రజారోగ్య శాఖ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ కందుకూరు వెంకటేశ్వర్లుతో కలిసి పట్టణంలో ఆకస్మికంగా పర్యటించారు. తాళ్లగడ్డ ఇందిరమ్మ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న భూగర్భ డ్రైనేజ్ వ్యర్థపు నీటి శుద్ధి ప్లాంట్ -1 , రాంనగర్ బంధం డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న భూగర్భ డ్రైనేజీ వ్యర్థపు నీటి శుద్ధి ప్లాంట్ 2 పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, నీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం గురించి స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మాణంలో ఉన్న ఉపరితల నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యత లోపాలు లేకుండా ఎప్పటికప్పుడు స్థానిక అధికారులు నిర్మాణ పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజారోగ్య శాఖ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ కందుకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాధ్యమైనంత తొందరగా భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేసి ఇళ్లకు కనెక్షన్లు ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తాళ్లగడ్డ వద్ద అదనంగా మరో శుద్ధి ప్లాంటును నిర్మాణం చేపడతామన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ డిఇఇ కె.వెంకన్న, ఎఇఇలు నవీన్, అంజలి, ప్రజారోగ్య శాఖ ఏఈ సాయితేజ. అధికారులు తదితరులు ఉన్నారు

# మిర్యాలగూడలో టెన్త్ 12 పరీక్ష కేంద్రాలు

**పకడ్బందీ ఏర్పాట్లు : ధర్మ నాయక్**



**మిర్యాలగూడ మార్చి 12( నినాదం ):** మిర్యాలగూడ పట్టణంలో ఈ నెల 14 నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు 12 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ మండల విద్యాధికారి డి ధర్మానాయక్ తెలిపారు. గురువారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ 12 కేంద్రాలలో 2,840 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఆయనతెలి పారు. పరీక్ష హాజరయ్యే విద్యార్థులకు కేంద్రాలలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయని, పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి 45 నిమిషాల ముందే చేరుకోవాలని ఆయన సూచించారు. ఈసారి పరీక్ష కేంద్రానికి 5 నిమిషాల అనుమతి (సడలింపు) ఇవ్వడం జరిగిందని, ఉదయం 9: 35 గంటల అనంతరం ఎట్టి పరిస్థితులలో విద్యార్థులకు పరీక్ష కేంద్రా ల్లోకి అనుమతిం చబడదన్నారు. పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్ తో పాటు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని తెలి పారు. ప్రతి పరీక్ష కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ తో పాటు ఒక డిపార్ట్మెంట్ ఆఫీసర్, నియమిం చడం జరిగిందన్నారు. అదేవిధంగా 12 పరీక్షా కేంద్రాలలో 168 ఇన్వి జిలేటర్స్ నియ మించడం జరిగిందన్నారు. పరీక్ష జరిగే సమ యంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుం దని, అదేవిధంగా జిరాక్స్ సెంటర్లు మూసివే యాలని జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులకు సమాచారం ఇవ్వడం జరిగింది అన్నారు. పరీక్ష కేంద్రాలలో పకడ్బంది ఏర్పా ట్లు చేశామని, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయా లని ఆయన కోరారు.

# గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు

**-ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**





**చింతపల్లి, మార్చి 12 (నినాదం) :** గ్రామాల అభివృద్ధి, మహిళల సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం లోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు ఆయన శంకు స్థాపన చేసి ప్రారంభించారు. మండలంలోని దేన్య తండా, బోత్య తండా, బాలాజీ తండా, చింతపల్లి, ధైర్యపురి తండా గ్రామాలలో ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘ భవనాల నిర్మాణ పనులకు ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గురువారం ఆయనశంకుస్థాపన చేశారు. ఈ భవ నాలు మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడానికి ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నెల్వలపల్లి గ్రామం నుంచి మల్లపు రాజుపల్లి వరకు రూ.4 కోట్ల 75 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు నిర్మాణంతో గ్రామ ప్రజలకు మెరుగైన రాకపోకలం సౌకర్యం కలుగుతుందని తెలిపారు. అనంతరం గొడ్డటి మల్లమ్మ రాములు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. బాలాజీ తండా, చింతపల్లి గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. అనంతరం శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కుర్మేడ్ గ్రామ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ గణపతి, సురమంబ, కంఠమహేశ్వర, రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, బీటీ మరియు సీసీ రోడ్ల నిర్మాణం గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ జెడ్పిటిసిలు జంగిటి నరసింహ యాదవ్ ,హరిలాల్ నాయక్, సర్పంచులు కొండల్ నాయక్, ఆవుల నాగేశ్వరి మల్లయ్య, రామావత్ సరిత మహేష్ నాయక్, అలివేలు భీమా నాయక్, కాసారపు శ్వేతా శ్రీనివాస్, అనిత దాసు నాయక్, డి ఆర్ డి ఎ పి డి .శేఖర్ రెడ్డి , పి ఆర్ డి ఇ ఇ. పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా కరెంట్ మోటర్ల దొంగల ముఠా అరెస్ట్



**కమలాపూర్, మార్చి 12 (నినాదం)**వ్యవసాయ బావు లు, కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఏడుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను వరంగల్ సిసిఎస్ పోలీసులు ,కమలాపూర్ పోలీసులతో కలిసి అరెస్ట్ చేశామని వరంగల్ సెంట్రల్ జోన్ డి సి పి దార కవిత తెలిపారు. బుధవారం కాజిపేట ఎ సి పి ప్రశాంత్ రెడ్డి, కమలాపూర్ సి ఐ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. డి సి పి తెలిపిన వివరాల ప్రకారం మద్యం,జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న సిరిగిరి ప్రసాద్ (26) తారకరామా కాలనీ, ఓదెల గ్రామం, పెద్దపల్లి జిల్లా,మోతే రాజు (25) భగత్ సింగ్ నగర్, చున్నంబట్టి కాలనీ, మంచిర్యాల,టేకు నవీన్, ప్రగతి నగర్, ఎన్టిపిసి, గోదావరి ఖనిమోటం తిరుపతి ,గాంధీ నగర్, మంచిర్యాల టౌన్, వారణాసి లక్ష్మణ్ (26) ఎన్టీఆర్ నగర్, మంచిర్యాల,మోటం నరేష్ (25) గాంధీనగర్, మంచిర్యాల,వస్తం భీమేష్ (28) భగత్ నగర్, మంచిర్యాల అనే ఏడుగురు దొంగలను పట్టుకున్నామన్నారు. వారి వద్దనుండి రూ.6,60,000 విలువ గల 71 కరెంట్ మోటార్లు, దొంగతనాలకు ఉపయోగించిన ఒక ఆటో ట్రాలీ,ఒక కారు, 3 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మండలంలోని వంగపెల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితులు ఆటో ట్రాలీ , కారులో వస్తుండగా పోలీసులు అడ్డుకుని పట్టుకొని విసిబారించగా,నిందితులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు పరకాల ప్రాంతంలోని ఒక ఇంటిలో దాచిపెట్టిన మరికొన్ని మోటార్లను కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులు మద్యంకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించేందుకు వ్యవసాయ బావులు , కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలించి వాటిని అమ్ముకుంటూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేసే వారని తెలిపారు. నిందితులు గతంలో కూడా కరీంనగర్, రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి, కాపర్ వైర్లు దొంగిలించిన కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చినట్లు తెలిపారు.నిందితులు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమలాపూర్, దామెర పోలీస్ స్టేషన్ల పరిధిలో 34 మోటా ర్లు, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కేశవపట్నం, సైదాపూర్, ఇల్లంతకుంట ప్రాంతాల్లో 36 మోటార్లు, భూపాలపల్లి జిల్లా రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ దొంగిలించినట్లు దర్యాప్తులో తేలిం దని తెలిపారు. వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్, ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత , ఏసీపిలు పీ. సదయ్య, ప్రశాంత్ రెడ్డి ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు.

## మహాదేవపూర్‌లో ఈద్ కా తోఫా



**మహదేవపూర్ మార్చి 13, (నినాదం):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అందిస్తున్న ఈద్ కా తోఫా కార్యక్రమాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ గ్రామపంచాయతీలో గురువారం స్థానిక సర్పంచ్ హసినాబాను అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ముస్లిం మహిళలకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన తోఫా కిట్లను రాష్ట్ర ప్రభుత్వం అందించడం హర్షణీయమని అన్నారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని వ్యక్తం అవుతుందని, రంజాన్ పండుగను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని ఆమె వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాపు, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, వార్డు మెంబర్లు, మస్జీద్ సదర్లు, మైనార్టీ పెద్దలు, ముస్లిం మైనార్టీ మహిళలు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధిపై దృష్టి సారించండి

**-సర్పంచ్ జవ్వాజి పుష్పలత**



**మహాదేవపూర్ మార్చి 12, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుమూల అటవీ మండలమైన పలిమెల మండల అభివృద్ధిపై దృష్టి సారించండి అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత తోపాటు ఆయా గ్రామాల సర్పంచులు విన్నవించారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు సమావేశంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొని కలెక్టర్ దృష్టికి మండల సమస్యలను తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ పలిమెల మండలాన్ని సందర్శించి అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

## 8వ వార్డు సమస్యలపై దృష్టి సారించిన కౌన్సిలర్ మేర్వ రాజు



**అమరచింత, మార్చి 12, (నినాదం):** అమరచింత మున్సిపాలిటీలోని 8వ వార్డు లో కౌన్సిలర్ మేర్వ రాజు తన వార్డులో సమస్యల పరిష్కారానికి గురువారం శ్రీకారం చుట్టారు. ఉదయం ఆకస్మిక పర్యటన చేశారు. డ్రైనేజీ సమస్య లను గుర్తించి మున్సిపల్ కార్మికులతో కలిసి పనులు వేగవంతం చేశారు.అనంతరం వార్డు లోని పలు కాలనిలో తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు.ప్రధానంగా తాగునీటి సమస్య.డ్రైనేజీ పరిష్కారం.దోమల నివారణ కోసం కొన్ని పరిసరాలు ముళ్ళ కంచెలు, చెత్తని తొలగించే వాటిని గుర్తించారు. కాలనీలో మహి ళలతో మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న నీటి ఎద్దడి గురించి కౌన్సిల్ మొదటి సమావేశంలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

## కేంద్ర ప్రభుత్వం కొరత లేదంటుంది వంట గ్యాస్ బుక్ కావడం లేదు



**మిర్యాలగూడ, మార్చి 12(నినాదం):** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ కొరత లేదంటూనే బుకింగ్ మాత్రం జరగడం లేదని, ధర సిలిండర్ కు రూ.68లు దారుణ మని సామాన్యుల పరిస్థితి ఏం కావాలని కాంగ్రెస్ నాయకులు గుగులోతు శారద ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ ఇరాన్ -ఇజ్రాయెల్ యుద్ధం భారత దేశం ప్రభావం లేదంటూనే గ్యాస్ బుకింగ్ కు అవకాశం కల్పించడం లేదని ఆరోపించారు. అదేవిధంగా గతంలో 21 రోజులకు బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా 25 రోజులకు పెంచారని విమర్శించారు. మహిళలు కట్టెల పొయ్యితో కళ్లు పోగొట్టుకుంటున్నారని గ్యాస్ వాడాలని అలవాటు చేసి నేడు ఆంక్షలు పెట్టడం ఎంతవరకు సబబని ఆమె ప్రశ్నించారు.

### ఏఐటీయుసి పోరాట ఫలితంగా

## ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రి పడకల సామర్థ్యం పెంపు




**అమరచింత, మార్చి 12, (నినాదం):** తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పోరాట ఫలితంగానే ఆత్మకూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం 23 పడకల నుంచి గతంలో మాదిరిగా 30 పడకల సామర్థ్యానికి పెంచుతూ ఈనెల తొమ్మిదిన వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ప్రత్యేక సర్క్యులర్ విడుదల చేశారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. గురువారం ఆత్మకూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికులు ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ఆత్మకూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం గతంలో 30 పడకల సామర్థ్యానికి అనుగుణంగా పారిశుద్ధ సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులను విధుల్లోకి తీసుకున్నారని అయితే గత సంవత్సరం ఏప్రిల్ నెల నుండి 30 పడకల నుండి 23 పడకలకు తగ్గించిన నేపథ్యంలో ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు పారిశుద్ధ్య భద్రత రోగి సంరక్షణ కార్మికులకు భారీగా వేతనాలు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అసంబద్ధ తగ్గింపు నిర్ణయం వ్యతిరేకిస్తూ 80 మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అనేక వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వైద్య విధాన పరిషత్ కమిషనర్ ని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహను, స్థానిక మంత్రివర్యులు వాకిటి శ్రీహరిని ఇతర ఉన్నతాధికారులను ఎప్పటికప్పుడు విజ్ఞాపన పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. 11 వేల జీతం నుండి 7500 రూపాయలకు వేతనాలకు తగ్గిపోయిన కార్మిక ఇబ్బందులను చూసి ఏఐటీయూసీ మెడికల్ కాంట్రాక్ట్ యూనియన్ విన్నపం మేరకు కార్మికుల సంక్షేమం కోసం స్థానిక మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ, వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లా వైద్య సమన్వయ అధికారి డాక్టర్ చైతన్య గౌడ్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరినాథ్ కృషితో 30 పడకల ఆసుపత్రిగా కొనసాగించేందుకు అనుమతి వచ్చిందని అన్నారు. మంత్రి వర్యులు వాకిటి శ్రీహరికి, వైద్యశాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తగ్గించిన నెలల ఏరియర్స్ బడ్జెట్ వెంటనే విడుదల చేసి కార్మికులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలలో ఆస్పత్రి బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులు ఎం.డి. సత్తార్, నాయకులు శ్రీకాంత్, ఏ.బాల కిష్టమ్మ, మైనోద్దీన్, బాల రాజ్ పాల్గొన్నారు.

## పాఠశాలకు రెండు లక్షల విలువైన సామగ్రి అందచేత



**కమలాపూర్ మార్చి 12 (నినాదం) :** మండలంలోని దేశరాజపల్లి గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలకు, ఈయు టి టెక్నాలజీస్ అధినేత కందుర్ల బాబురావు,వారి కుమారులైన శివాజీ, అరుణ్ జీ లు గురువారం రెండు లక్షల విలువైన కంప్యూటర్, బ్లూటూత్ స్పీకర్, బిరువాలు, టేబుల్స్ ,విద్యార్థులకు ఏక రూప దుస్తులు, ఇతర వస్తువులను అందచేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజా ప్రతినిధులు, పాటశాల సిబ్బంది వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేశ్వరి కుమారస్వామి, మాజీ ఎంపిటిసి శైలజ, వార్డు సభ్యులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు వాణి , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి పద్మజ , ఉపాధ్యాయ బృందం రాజేందర్ రెడ్డి, అజిత్ కుమార్, ఐలేష్, విజయ శ్రీ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అస్లాంబి, మార్విన్ వీడియోస్ నటులు స్వాగత్, శంకర్, రత్నాకర్ పాల్గొన్నారు.

### నేడు మండలంలో

## మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



**మహాదేవపూర్ మార్చి12,(నినాదం):** నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో ఐటి , పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించనున్నారు. మహదేవపూర్ లోని గిరిజన కమ్యూనిటీ హాల్ లో మైత్రిస్ సౌజన్యంతో అలీఫ్ డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభిస్తారు. పలుగుల, కాళేశ్వరం, సూరారం పలిమేల మండలంలో పలిమెల ఈ సెంటర్లు ఇతర ప్రభుత్వ ప్రదేశాలలో ప్రభుత్వ రైతు వేదికలలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయని అధికారులు తెలిపారు.మంత్రి చేతుల మీదుగా రైతులకు వ్యవసాయానికి సంబంధించి సబ్సిడీ ద్వారా వ్యవసాయ పరికరాలను పంపిణీ చేస్తారు. 11గంటలకు కాళేశ్వరం నుండి పలుగుల వరకు 22కోట్ల నిధులతో డబల్ బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కాళేశ్వరం లో 1.20కోట్లతో మ్యూజియం,ఆది ముక్తేశ్వర దేవస్థానం నుండి సరస్వతి ఘాట్ 2 కోట్ల 38 లక్షలతో బి టి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.1 కోటి 55 లక్షలతో నిర్మించిన అన్నదాన సత్రం ప్రారంభం చేయనున్నారు.రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా నిర్వహించే పనులపై అధికారులతో ఈవో కార్యాల యంలో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో పాల్గొంటారు.అనంతరం కాళేశ్వరం, అన్నారం గ్రామాల చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి పత్రాలు అందజేస్తారు.

## ఘనంగా వరల్డ్ కిడ్నీ డే




**మహాదేవపూర్ మార్చి 12, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో వరల్డ్ కిడ్నీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ విద్యావతి మాట్లాడుతూ దేశంలో కిడ్నీ వ్యాధి చాలా సాధారణమైందని, అవగాహన రాహిత్యం వల్ల ప్రతి సంవత్సరం సుమారు రెండు లక్షల మంది కిడ్నీ వైఫల్యానికి గురవుతున్నారని ఆసుపత్రికి వచ్చిన రోగులకు అవగాహన కల్పించారు. ఆసుపత్రిలో ప్రతినెల 25 మంది రోగులకు డయాలసిస్ నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. మూత్రపిండాల వ్యాధికి మధుమేహం అధిక రక్తపోటు నొప్పి నివారణ మందులను స్థానిక ఔషధాలను వాడటం వల్ల ఎక్కువ శాతం కిడ్నీ వ్యాధిగ్రస్తులుగా మారుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భార్గవి, హెడ్ నర్స్ వినయ్ కుమారి, బాలామణి, డయాలసిస్ కేంద్రం ఇంచార్జ్ సురేష్ తో పాటు పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి**

**మండలంలో 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**

**594 మంది విద్యార్థుల కేటాయింపు**



**కమలాపూర్ మార్చి 12 (నినాదం) :** ఈ నెల14 నుండి జరుగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి ఎం శ్రీదర్ గురువారం తెలిపారు. మండలంలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశా మని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 270 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 230 మంది విద్యా ర్థులు, శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 94 మంది విద్యార్థులు, మొత్తం మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలలో 594 మంది విద్యార్థులను కేటాయించినట్లు తెలిపారు. ఈ పరీక్షలు ఈ నెల 14 నుండి ఏప్రిల్ 13న ముగుస్తాయని తెలిపారు.పరీక్షలు ఉదయం 9.30గంటల నుండి 12.30 గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు.జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రానికి ఎం శివప్రసాద్,బాలికల పాఠశాల పరీక్షా కేంద్రానికి చంద్రకళ, శనిగరం పాఠశాల పరీక్షా కేంద్రానికి వీరాంజనేయులు, చీఫ్ సుపెరిండెంట్ లుగా నియామకం జరిగినట్లు మండల విద్యాశాఖాధికారి ఎం శ్రీదర్ తెలిపారు.పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులు పరీక్షా సమయనికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోని ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని కోరారు.

## అంగన్‌వాడీలో నాణ్యమైన విద్యకు ప్రభుత్వం కృషి



**నూతనకల్. మార్చి 12(నినాదం):** అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మూడు నుండి ఆరు ఏండ్ల పిల్లలను తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని నూతనకల్ ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులకు అక్షరాలను దిద్దించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పూర్వ ప్రాథమిక విద్య అంగన్వాడి కేంద్రాల్లో ఉంటుందని ఆటపాటలు, అభినయ గేయాలు,ప్లే కార్డ్స్ తో బోధించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు రష్యా, నజీమా, నాగలక్ష్మి, తల్లి దండ్రులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

### నాటికలు కనుమరుగు కాకుండా

## ఉచిత నటన తరగతులు ప్రారంభించాలి



**మిర్యాలగూడ మార్చి 12 (నినాదం ):** నాటికలు కనుమరుగు కాకుండా ఉచిత నటన తరగతులు ప్రారంభించాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ కోరారు.తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పోరేషన్.. మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం స్థానిక కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ 2026 జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటక పోటీలు నృత్యోత్సవాలు (నాల్గవ రోజు) గురువారం ప్రముఖ పారిశ్రామికవేత్తలు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, బండారు కుశలయ్య, మిల్లర్స్ మిర్యాలగూడ ఉపాధ్యక్షులు గోళ్ళ రామశేఖర్ లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. నాటక రంగంలో దినదినాభివృద్ధి చెందుతూఢిల్లీకి చేరిన మిర్యాలగూడ ఖ్యాతి దీనికి విశేష కృషి చేస్తున్న మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు సెక్రటరీ పులి కృష్ణమూర్తి శర్మ కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీ నారాయణ శర్మ శ్రమ వెలకట్ట లేనిదన్నారు. మిర్యాలగూడకు ఇంతటి ఖ్యాతిని అందించిన కళాకారులకు ఏమిచ్చినా తక్కువేఅవుతుందన్నారు.అందుకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలాఉంటాయన్నారు. ముందుగా పాటల పోటీలను నిర్వహించి చెరిగిపోని చిరునామ సాంఘిక నాటిక హర్ష క్రియేషన్స్, విజయవాడ, నీళ్ళు నీళు “ సాంఘిక నాటిక నటరాజ డ్రమటిక అసోసియేషన్, పెందుర్తి, విశాఖపట్నం,వివాహ బంధం“ సాంఘిక నాటిక మయూరి ఆర్ట్స్ క్రియేషన్స్, వరంగల్ వారిచే నాటికలను ప్రదర్శించారు. నాటికల అనంతరం నటీనటులకు నిర్వాహకులకు పారితోషకంతో పాటు షీల్డు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు,అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీ నారాయణ శర్మ, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శైలజ, సరస్వతి, నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు

## పరీక్ష సామాగ్రి అందజేత



**సూర్యాపేట ప్రతినిధి మార్చి(12) నినాదం:** మునగాల మండల కేంద్రంలోని ట్రినిటీ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు బెతెస్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకూడదని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వనజ ,ప్రిన్సిపాల్ జాకాబ్ రాజు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.




# పేదల ఆత్మగౌరవమే ప్రభుత్వ లక్ష్యం

## అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు

### కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 12 (నినాదం)**

పేద ప్రజలు ఆత్మగౌరవంతో, ఆనందంగా జీవించాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ ప్రధాన ఆశయమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఆయన కూసుమంచి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, గట్టుసింగారం వద్ద 100 పడకల ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.పాలేరు లేక్ వద్ద రూ. 5 కోట్లతో చేపట్టనున్న పర్యాటక సౌకర్యాల అభివృద్ధి పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యాటకులు, స్థానిక ప్రజలు ఆహ్లాదంగా గడిపేలా సరస్సును ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. లేక్ వద్ద చేపట్టే పనుల ప్రణాళికను పరిశీలించి, నాణ్యతతో కూడిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మల్లాయిగూడెం గ్రామం నుండి ఆంజనేయస్వామి దేవాలయం వరకు రూ. 1.35 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. రాబోయే వర్షాకాలం లోపే ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కావాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కీలక ప్రకటనలు చేశారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం తప్పనిసరిగా మంజూరు చేస్తుందని భరోసా ఇచ్చారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీతో పాటు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, సన్న వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని వివరించారు. గట్టుసింగారంలో పట్టాలు లేని నిరుపేదలపై క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి, తక్షణమే వారికి పట్టాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు.రాబోయే వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా బోర్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. గ్రామాలకు గత నెలన్నర రోజులలో భారీగా నిధులు విడుదలయ్యాయని, మార్చి 31 లోపు మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

### ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పని చేస్తే

# జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ ప్రతినిధి మార్చి 12(నినాదం)**



ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే పేదల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా గురువారం నల్గొండ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, మున్సిపల్ కాన్సిలర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులపై అనేక బాధ్యత. మున్సిపల్ పట్టణాలలో ప్రజలు అనేక సమస్యలతో ఉంటారని, వారి సమస్యలను తెలుసుకొని వాటిని తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, తన వంతు సహకారం మున్సిపాలిటీల అభివృద్ధికి ఎల్లప్పుడు ఉంటుందని మంత్రి వెల్లడించారు. ముఖ్యంగా విద్యతోనే మార్పు వస్తుందని ప్రతి ఒక్కరు చదువుకునేలా చూడాలని, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పారి శుధ్యం పై దృష్టి సారించాలని, అలాగే బడ్జెట్ సమావేశాలు నిర్వహించి మున్సిపాలిటీలను సవ్యంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ,వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక రూపొందించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించే కార్యక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక అమలులో భాగంగా క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు,కౌన్సిలర్లు దృష్టి సారించాలన్నారు . నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేటర్లకు,కౌన్సిలర్లకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం సంతోషమని, నూతన ప్రజాప్రతినిధులు ప్రజల్లో ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన తీసుకుని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజల కోసం పని చేయాలని, ప్రజాక్షేత్రంలో ఉండాలని పిలుపునిచ్చారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పథకాలను తెలుసుకొని అవగాహన పొందినప్పుడే క్షేత్రస్థాయిలో ప్రజలకు మంచి చేయగలుగుతారని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ జే, శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి వై. అశోక్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్,చండూరు ఆర్డీవో శ్రీదేవి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను తనిఖీ చేసిన కలెక్టర్

## మైనర్ బాలికతో కిచెన్‌లో పనులు చేయిస్తుండడం పట్ల ఆగ్రహం

### కళాశాల ప్రిన్సిపాల్ కు షోకాజ్ నోటీసు జారీ... సదరు బాలికను పాఠశాలలో చేర్పించాలని అధికారులకు ఆదేశం

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 12 (నినాదం)**





నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాగారంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, డైనింగ్ హాల్ లను సందర్శించి నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. విద్యార్థినుల కోసం వండిన అన్నం, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. కిచెన్ శుభ్రంగా ఉంచుకోవాలని, లేని పక్షంలో ఈగలు, దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. కాగా, కిచెన్ లో మైనర్ బాలిక (16) పనులు చేస్తుండడాన్ని గమనించిన కలెక్టర్, ఆమె గురించి వాకబు చేశారు. తన పెద్దమ్మతో కలిసి గత కొన్ని రోజులుగా కిచెన్ లో వంట పనులలో సహాయం చేస్తున్నానని సదరు బాలిక కలెక్టర్ కు తెలిపారు. దీంతో కలెక్టర్ కళాశాల నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువుకునే వయస్సు కలిగిన మైనర్ బాలికతో ప్రభుత్వ విద్యా సంస్థలో ఎలా పనులు చేయిస్తున్నారని నిలదీశారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి, కళాశాల ప్రిన్సిపాల్ సయ్యదా జైనబ్ కు షోకాజ్ మెమో జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చక్కగా చదువుకోవాలని, ప్రభుత్వ పరంగా అన్ని వసతులు కల్పిస్తామని బాలికకు కలెక్టర్ భరోసా కల్పించారు. బాలికను సమీపంలోని పాఠశాలలో చేర్పించి, ఉచిత విద్యా, వసతి అమలయ్యేలా చూడాలని సీ.డీ.పీ.ఓ, ఎం.ఈ.ఓలను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ డిగ్రీ విద్యార్థినులకు కొద్దిసేపు వివిధ అంశాలపై బోధన చేశారు. చక్కగా చదువుకుని ఉన్నత విద్యను పూర్తి చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఈ దశలో చదువును ఆపకూడదని మార్గనిర్దేశం చేశారు.

### భలా అయోధ్యా...

# నీ తెరచాటు విద్య

## పేరుకే రైస్ మిల్లు..రేషన్ రవాణా ఫుల్లు




**రాయికల్ లో పేదల బియ్యం స్మగ్లింగ్ లోన పట్టుబడ్డా చూపేది బయటేనట..!.. అధికారుల పాత్ర ఇక చెప్పనక్కరలేదట..!**

**కరీంనగర్ బ్యూరో,మార్చి12(నినాదం):**

అక్రమ సంపాదనే ధ్యేయంగా పెట్టుకున్న కొందరు రైస్ మిల్లు మార్గాన్ని ఎంచుకుంటున్నారు.శాఖలోని లొసుగులు, అధికారుల సాయంతో ప్యాడీ అమ్ముకున్న డీఫాల్టర్లకు అండగా నిలుస్తున్నారు. ఆ పని చక్కబెట్టేందుకు పెద్ద ఎత్తున పీడీఎస్ రైస్ కొంటున్నారు.ఈ క్రమంలో పట్టుబడ్డా సదరు బియ్యం వాహనం బయటే దొరికినట్లు చిత్రీకరిస్తున్నారు.దానికి సంబంధిత అధికారులు సైతం సహకరించటంతో రేషన్ మిల్లర్ల దందా నిరాటంకంగా కొనసాగుతోంది. జగిత్యాల జిల్లా రాయికల్ లో ఇటీవల జరిగిన ఘటన ఒకటి దీనికి అద్దంపడుతోంది.

**రాముని సాక్షిగా అధర్మం.....**

జిల్లాలోని రాయికల్ లో శ్రీరాముని సాక్షిగా స్కామ్ జరిగింది. ధర్మానికి రూపమైన రామయ్య పేరు పెట్టుకుని ఓ మిల్లర్ అధర్మానికి పాల్పడ్డాడు. పైకి రైస్ మిల్ బోర్డు పెట్టుకుని పేదల భోజనమైన పీడీఎస్ రైస్ దందా సాగిస్తున్నాడు. వివిధ ప్రాంతాల్లోని అక్రమార్కులందరికీ ఆహ్వానం పంపిమరీ డీసీఎం వ్యాన్ల ద్వారా పీడీఎస్ రైస్ తెప్పించుకుంటున్నాడు.ఈ క్రమంలో ఇటీవల ఓ వ్యాను పట్టుబడగా, అధికారులందరినీ మేనేజ్ చేసి అది తన మిల్లు బయట దొరికినట్లుగా చిత్రీకరించినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో పెద్ద మొత్తంలో పైసలు చేతులుమారినట్లు వినికిడి. ఏది ఏమైనా కింది స్థాయి అధికారులను ఉన్నతాధికారులు భయంలో పెడితేతప్ప ఇలాంటివి మళ్లీ,మళ్లీ పునరావృతం అవుతూనే ఉంటాయని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ధురందర్-2 నుంచి ఆరి ఆరి పాట విడుదల



బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, సెన్సేషనల్ డైరెక్టర్ ఆదిత్య ధర్ కలయికలో తెరకెక్కిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద ప్రకంపనలు సృష్టించేందుకు సిద్ధమవుతోంది. ఈ క్రేజీ సీక్వెల్‌కు సంబంధించి అభిమానులు ఎదురుచూస్తున్న 'ఆరి ఆరి' సాంగ్‌ను చిత్రబృందం గురువారం విడుదల చేసింది. 2003 నాటి పాపులర్ బాంబే రాకర్స్ శాశ్వత్ సచ్‌దేవ్ ఆధునిక బీట్స్‌తో రీమిక్స్ చేయగా, రణ్‌వీర్ సింగ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ పాట విజువల్స్ అదరగొడుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ 310 మిలియన్లకు పైగా వ్యూస్‌తో రికార్డులు సృష్టించగా, తాజాగా విడుదలైన ఈ సాంగ్ సినిమాపై అంచనాలను మరింత రెట్టింపు చేసింది. దాదాపు రూ.400 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్ జస్కిరాత్ సింగ్ రంగీ మరియు హమ్జా అనే రెండు విభిన్న పాత్రల్లో ద్విపాత్రాభినయం చేయబోతున్నాడు. అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, ఆర్ మాధవన్ వంటి అగ్ర నటులు కీలక పాత్రల్లో కనిపిస్తున్న ఈ చిత్రం భారత గూఢచారి వ్యవస్థ చుట్టూ సాగే హై-వోల్టేజ్ డ్రామాగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ఉగాది, ఈద్ పండుగల సందర్భంగా మార్చి 19, 2026న హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇక మార్చి 18 సాయంత్రం నుంచే భారీ ఎత్తున పెయిడ్ ప్రివ్యూలు ప్రదర్శించనుండగా, అడ్వాన్స్ బుకింగ్స్‌లో ఇప్పటికే ఈ చిత్రం 'స్త్రీ 2' రికార్డులను అధిగమించి ఆల్-టైమ్ రికార్డ్ దిశగా దూసుకుపోతోంది.

NINADAM CINEMA



# ఉస్తాద్ ప్రచారంలో హరీష్ శంకర్ బిజీ




ప్రస్తుతం హరీశ్ శంకర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 19న భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. దీనిప్రచారంలో భాగంగా దర్శకుడు వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమా ఫ్రీలుక్ పోస్టర్ విడుదలైనప్పుడు వచ్చిన రూమర్స్‌పై స్పందించారు. ఫ్రీలుక్ పోస్టర్‌లో హీరో వెనక నుంచి తీసిన ఫొటో ఉండటంతో అందులో ఉన్నది పవన్ కల్యాణ్ కాదు, హరీశ్ శంకరే స్వయంగా డూప్‌గా నటించారనే వార్తలు వైరల్ అయ్యాయి. టీజర్ విడుదలైన తర్వాత కూడా కొందరు ప్రేక్షకులు ఆయనే డూప్‌గా నటించారని అన్నారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. తాను పవన్ కల్యాణ్‌కు ఎప్పుడూ డూప్‌గా నటించలేదని స్పష్టం చేశారు. ఆ రూమర్లు చూసి తాను బాధ పడలేదని, పవన్‌తో తనను పోల్చడం, తాను ఒక స్టార్ హీరోలా కనిపిస్తున్నానని జనం అనుకోవడం తనకు సంతోషాన్నిచ్చిందని సరదాగా అన్నారు. చిత్ర పరిశ్రమలో బాడీ డూప్‌ను ఎందుకు ఉపయోగిస్తారనే విషయంపై కూడా హరీశ్ శంకర్ వివరణ ఇచ్చారు.

# డిఫరెంట్‌గా దీవానా మూవీ టీజర్

టాలీవుడ్ యువ నటుడు హర్షిత్ రెడ్డి హీరోగా, స్నేహ మణిమేగలై హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'దీవాన'. ఈ చిత్ర టీజర్‌ను నేడు విడుదల చేశారు మేకర్స్. టీజర్ ఆరంభం నుంచి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ఒక యువకుడు ప్రేమలో పడి, ఆ ప్రేమ కోసం ఏ స్థాయికైనా వెళ్లే 'దీవాన' గా ఎలా మారాడనేది ఈ చిత్ర ప్రధానాంశం. ముఖ్యంగా ఎంత అందంగా ఉంటే అంత సతాయిస్తారురా పోరీలు' మరియు 'అది నీ ప్రాణం పీక్క తినకపోతే నన్ను అడుగురా' వంటి డైలాగులు యువతను బాగా ఆకట్టుకుంటున్నాయి. తెలంగాణ అర్బన్ నేపథ్యంలో సాగే ఈ స్వచ్ఛమైన మరియు ఇంటెన్స్ లవ్ స్టోరీలో హర్షిత్ రెడ్డి తన నటనతో మరియు డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్నాడు.ఈ సినిమాకు శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వం వహించగా.. అర్హా మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్స్‌లపై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 14న ఈ చిత్రం రాబోతుండగా.. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ మూవీని డిస్ట్రిబ్యూషన్ చేస్తుంది.

### వృషకర్మ కోసం

# నాగచైతన్య కసరత్తు



యువ హీరో నాగ చైతన్య ప్రస్తుతం హీరోగా తెరకెక్కుతున్న ఇంట్రెస్టింగ్ థ్రిల్లర్ చిత్రం వృషకర్మపై ఇప్పటికే మంచి ఆసక్తి నెలకొంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటిస్తుండగా, టాలెంటెడ్ దర్శకుడుకార్తీక వర్మ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవల విడుదలైన 'వృష కర్మ' గ్లింప్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కూడిన ఈ సినిమా థియేటర్లలో సాలిడ్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందని మేకర్స్ హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ సినిమాలో నాగ చైతన్య పూర్తిగా కొత్త లుకలో కనిపించబోతుండటం అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది. తాజాగా నాగ చైతన్య సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు ఇపరేడు వైరల్‌గా మారాయి. ఆయన జిమ్‌లో తీసుకున్న ఒక ఫోటోను పోస్ట్ చేశాడు. ఆ ఫోటోలో చైతు 6 ప్యాక బాడీతో స్టైలిష్‌గా కనిపించడం అభిమానులను ఆశ్చర్యపరిచింది. డంబెల్స్ పట్టుకుని వర్కౌట్ చేస్తున్న ఫోటో ద్వారా ఈ సినిమా కోసం ఎంత కష్టపడుతున్నాడో చూపించాడు. ఇటీవల వచ్చిన తండేల్ సినిమాలో నాగ చైతన్య డీ-గ్లామరస్ లుకలో కనిపించిన సంగతి తెలిసిందే. అయితే 'వృష కర్మ' కోసం మాత్రం పూర్తిగా స్టైలిష్ మరియు ఫిట్ లుకలోకి మారడం విశేషంగా మారింది. నాగ చైతన్య ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్ది నిమిషాల్లోనే సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి. హీరో సుశాంత్ వంటి సెలబ్రిటీలు కూడా ఈ పోస్ట్‌పై స్పందించగా, వేలాది మంది అభిమానులు లవ్ ఎమోజీలు, లైక్స్ తో కామెంట్స్ సెక్షన్‌ను హోరెత్తించారు. ఇదిలా ఉండగా నాగ చైతన్య సెట్స్‌కి సంబంధించిన మరికొన్ని ఫోటోలు కూడా షేర్ చేశారు. షఉటింగ్ లొకేషన్స్‌లో తీసిన ఈ చిత్రాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వృష కర్మ' సినిమాపై అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది.

# స్పీడ్‌గా ఎన్టీఆర్ డ్రాగన్ షూటింగ్



ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. ఇటీవల జోర్డాన్‌లో కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్, ఇప్పుడు తదుపరి యాక్షన్ వేట కోసం సిద్ధమైంది. జోర్డాన్ షెడ్యూల్‌లో హై–వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించాడు ప్రశాంత్ నీల్. ఇక ఇప్పుడు తరువాతి షెడ్యూల్‌లో కూడా భారీ యాక్షన్ ఉండబోతుందని తెలుస్తోంది. కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే హైదరాబాద్‌లో ప్రారంభం కానుందని సమాచారం. ఇందుకోసం నగర శివార్లలోని ఒక ప్రముఖ స్టూడియోలో మూడు భారీ సెట్లను నిర్మించారట. ఇందులో విలన్ ఇంటికి సంబంధించిన సెట్ కూడా ఉందట. దాదాపు నెల రోజులకు పైగా సాగే ఈ లాంగ్ షెడ్యూల్‌లో.. సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. ఇక ఇక్కడ షూటింగ్ పూర్తయిన వెంటనే, చిత్ర యూనిట్ తదుపరి షెడ్యూల్ కోసం శ్రీలంక వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అక్కడ కూడా యాక్షనే ఉంటుందని టాక. మొత్తంగా చూసుకుంటే.. డ్రాగన్ యాక్షన్ షెడ్యూల్స్ ఎక్కువగా ఉన్నాయి. ఈ లెక్కన ప్రశాంత్ నీల్ ఏ రేంజ్ యాక్షన్ డోస్ ఇవ్వబోతున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ మరియు మలయాళ నటుడు టోవినో థామస్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. 'కె.జి.ఎఫ్', 'సలార్' వంటి బ్లాక బస్టర్స్ తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో.. డ్రాగన్ పై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787